ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది. తప్పక చదవండి!

ఉదయం
29-3-1978
THE ANDHRA PATRIKA
Regd. No. H/HD 231
Licence to Post Without Prepayment

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

EDITION
పుటలు : 64
వెల : 350
No : 30 పైసలు

Good Living
IS A SERIES OF PLEASANT INCIDENTS— BAPALALS BECOME IMPORTANT IN YOUR GOOD LIVING BECAUSE OF THEIR CONTRIBUTION OF EXQUISITE SILVER ARTIVARES
బాపాలాల్ & కం. నగలు చేయువారు

శాసనమండలి అధ్యక్షుడు నివర్తి వెంకటసుబ్బయ్య ఆకస్మిక మరణం

అధికారమర్యాదతో అంత్యక్రియలు
ప్రభుత్వ కార్యాలయాలకు శలవు

హైదరాబాదు, మార్చి 28 : ఆంధ్రప్రదేశ్ శాసనమండలి అధ్యక్షుడు శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య ఈ రోజు సాయంత్రం ఇక్కడ మరణించారు.

ఆయనకు వయస్సు డెబ్బై సంవత్సరాలు.

ఈ రోజు సాయంత్రం శాసన మండలి లిఫ్ట్‌లో జరిగిన ఒక సమావేశంలోమాట్లాడుతూ ఆయన స్పృహతప్పి పడిపోయారు.

ఆయనను ఆస్పత్రికి తీసుకుని వెళ్ళారు. డాక్టర్లు ఆయన ప్రాణాలు కాపాడటానికి ఎంతో ప్రయత్నం పడ్డారు కాని వారి ప్రయత్నాలు ఫలించలేదు.

నిజాం ఆర్థోడెక్స్ అస్పత్రి కార్డియాలజీ విభాగం డాక్టర్ పి. ఎస్. రావు ఆయన మరణించినట్టు ప్రకటించారు.

శ్రీ వెంకటసుబ్బయ్యకు భార్య, ఐదుగురు కుమారులు ముగ్గురుకు మార్వాడీలు వున్నారు. ఆయన 1974లో శాసనమండలి అధ్యక్షుడైనారు.

శాసనమండలి సాయంకాల సమావేశం మగిసిన అనంతరం జరిగిన ఈ సభలో పాల్గొంటూ శ్రీ వెంకటసుబ్బయ్య మరణించారు. అంతకుముందు జరిగిన శాసన మండలి కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు.

రేపు ఉదయం 11—30కి ప్రభుత్వ లాంచనాలతో అంబర్‌పేట శ్మశానవాటికలో అంత్యక్రియలు జరుగుతాయని ముఖ్యమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి ప్రకటించారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలన్నీ విద్యాసంస్థలు రేపు మూసివేయబడతాయి.

శాసనమండలి రేపు ఉదయం 9—30కి సమావేశమై శ్రీ వెంకటసుబ్బయ్యకు శ్రద్ధాంజలి ఘటిస్తుంది.

శ్రీ సుబ్బయ్య మరణ వార్త విన గానే గవర్నర్ శ్రీమతి సరోజినీ ముఖర్జీ ఆయన ఇంటికి వెళ్ళారు.

శ్రీ వెంకటసుబ్బయ్య పడిపోయిన సమాచారం తెలియగానే ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి పోలీసు బందోబస్తు ఆయన నివాసానికి పంపించేందుకు ఆయన ఏర్పాటు చేశారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు కూడా శ్రీ వెంకట సుబ్బయ్య ఇంటికి వెళ్ళి శ్రద్ధాంజలి ఘటించారు.

శాసనమండలి అధ్యక్షుడు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య ఇవాళ సాయంత్రం శాసనమండలి భవనం ప్రక్కన వేసిన షామియానాలో జరిగిన ఒక సభలకి ప్రసంగిస్తూ మన దేశసంస్కృతిని, వేదమత రక్షణ ఆవశ్యకతను గూర్చి ముచ్చటిస్తూ అనుపులు చేశారు.

సుప్రసిద్ధ ధ్వన్యనుకరణ కళ కారుడు శ్రీ వేణుమాధవ్ 25 ఏళ్ళుగా ప్రదర్శించిన ప్రతిభనుగూర్చి శ్రీచెలపతిరావు రచించిన గ్రంథ విష్కరణను అతి ధైర్యవర్గం వారు ఏర్పాటు చేసిన సభకు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి పుస్తకావిష్కరణ చేయాల్సి వుండెను శాసనమండలివాయకుడు దేవాదాయసాఖామంత్రి శ్రీ వీర మాచనేని వెంకటనారాయణ, శ్రీ నివర్తి సభకు అధ్యక్షత వహించవలసినదిగా కోరారు. శ్రీ జూపూడి యజ్ఞనారాయణ శ్రీ వెంకట సుబ్బయ్యకు మంత్రి శ్రీ రాజారాం ముఖ్యమంత్రి డా చెన్నారెడ్డికి వేదికమీదలసీనులయిన సభాపతికి, శ్రీ వేణుమాధవ్‌కు కూడా పుష్పమాలలు సమర్పించారు.

శ్రీ నివర్తి మొట్టకు దగ్గరనిలబడి మనదేశం యొక్క సంస్కృతి చాల గొప్పదని శ్రీ వినోబా నందుడు అమెరికాకు వెళ్ళి సోదరులారా సోదరీమణులారా అని వారిని ఉద్దేశిస్తూ ప్రసంగించిన ఆధ్యాత్మిక ప్రసంగాలు, డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ హిందూమత విశిష్టతను గూర్చి చెసిన ప్రసంగాలు, పత్రికలచేతను ప్రజల చేతను ప్రశంసించబడనాయన్న సంగతి మనం జ్ఞాపకం చెసుకోవాలన్నారు. మనవేదములు చాల మహిమగలవని గొప్ప విజ్ఞానం నిండగలదని వేదమాతను రక్షించుకోవటం మన ముఖ్య ధర్మమని ఉద్బోధించారు. ఈ మాటలు చెప్పే సమయంలో ఆయన గుండె మీద రాసుకుంటున్నట్లు కనిపించింది. అంతలోనె ఆయన కుప్పకూలిపోయారు. ప్రక్కన వున్న నలుగురువచ్చి ప్రథమ చికిత్స చేసారు. ఇంతలో ఆయన నోటనుంచి ఏదో ధ్వని వినవచ్చింది.

సాసన సభ్యుల వసతిగృహంలోని డా. ప్రసాద్ అక్కడికి వచ్చి ఆయనను చూసి లాభంలేదు, ప్రాణం పోయిందన్నట్లుగా అభిప్రాయ పడ్డారు. అయినప్పటికి శ్రీ నివర్తిని డా. చెన్నారెడ్డి ప్రభుత్వాల వంజాగుట్టలోని ఆర్థోపెడిక్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఆయనకు కొంతచికిత్స చెసి మరణించినట్లు తేల్చారు.

అక్కడనుండి బర్కత్‌పురాలోని ఇంటికి శ్రీ నివర్తి భౌతిక కాయాన్ని తరలించారు.

ఆయన కొన్నాళ్ళుగా రక్తపోటుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నా సభా కార్యక్రమాలను ఉత్సాహంగానె జరుపుతూవస్తున్నారు. ఆయన దేశంకోసం కారాగారశిక్ష అనుభవించి దాదాపు 30 ఏళ్ళుగా సాసనసభ రంగంలో దేశసేవ చెస్తూ చివరిక్షణంలో కూడా మనదేశం యొక్క అవిచ్ఛిన్నతను సంస్కృతి యొక్క మహత్మ్యను ఉగ్గడిస్తూ ప్రాణాలు అర్పించటం వల్ల ఆయన ధన్యజీవి అని పుణ్యపురుషుడని డా. చెన్నారెడ్డి, సాసన సభ పతి శ్రీ దివి కొండయ్య చౌదరి, సభానాయకుడు శ్రీ వెంకట వారాయణ, మంత్రి బి. వి. సుధాకర్ ప్రభృతులు ఆయనను కీర్తించారు.

దేశం ఒక స్వాతంత్ర్యయోధుని, అమరజీవుడుగల ప్రజాప్రతినిధిని ఒక ఉత్తమ నాయకుని కోల్పోయిందని వారికుటుంబానికి తమ సానుభూతిని తెలియ చెస్తున్నామని వారు అన్నారు.

గవర్నరు శ్రీమతి సారదాముఖర్జీ కూడా శ్రీ నివర్తి దేశసేవను వారి ప్రతిభను ప్రశంసిస్తూ, వారిమృతికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియ జెసారు, వారి కుటుంబానికి సానుభూతిని తెలియ జెసారు.

జీవిత సంగ్రహం

శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య 1910లో వత్తికొండలో జన్మించారు. మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రులైనారు అతను వాత కోయిల కుంట్లలో శ్రీ శే. వి. సుబ్బారెడ్డి తోపాటు తాలూకా ఆఫీసులో జీవితాన్ని ప్రారంభించారు. ఆతరువాత స్వాతంత్ర్య శంఖారావాన్నాలించి స్వరాజ్య ఉద్యమంలోకి దిగారు.

శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు స్థాపించిన స్వరాజ్య పత్రికలకి 2 ఏళ్ళు పనిచేసారు. హిందూ, ఆంధ్రపత్రికకు విలేఖరిగా కొనాళ్ళు పని చెసారు.

1935 లో కార్మాలు చెరుకుని ఉద్యమాన్ని ప్రారంభించారు. రాయలసీమలో కడప కోటిరెడ్డి అధ్యక్షులుగా వున్న నింమానికి కార్యదర్శిగావని చెసారు 45 ఏళ్ళ ప్రజాహితరంగంలో ఆయన ప్రధాన పాత్రను నిర్వహించారు.

1937—48 మధ్య శ్రీ పట్టాభి సీతారామయ్య అధ్యక్షుడుగా వున్నప్పుడు రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులుగా, ఏ ఐ సి సి సభ్యులుగానూ, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగానూ పనిచెసారు అప్పుడు శ్రీ పిడతల రంగారెడ్డి ఒక్క కాంగ్రెస్ అధ్యక్షులుగా వుండెవారు 1941 లో వ్యక్తిసత్యాగ్రహంలో పాల్గొని 8 నెలలు కఠిన కారాగారశిక్షను అనుభవించారు

గాంధిజీ బొంబాయిలో క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించినప్పుడు అక్కడ వుండ ఇష్టపడ్డ వారిలో నివర్తి కూడా వుండి తిరుగుబాటు చేసారు 1944 లో సేవాగ్రామం వెళ్ళి అక్కడ కొన్ని వారాలున్నారు, వారిని పంతోపంగల స్వాతంత్ర్య యోధుడిగా మహాత్ముడు ప్రశంసించాడు

శ్రీ వెంకట సుబ్బయ్య ఉద్యమదూతగా సాసన సభ్యుడగా పని చేశారు. 1958లో ఆయన సభ్యులుగా పని చేశారు. 1958లో ఆయన నియోజక వర్గంనుంచి సాసన మండలికి ఎన్నికైనారు ఆతరువాత ఆయన సాసనమండలికి నామినెట్ చెయ్యబడ్డారు

శ్రీ నివర్తి రాయలసీమ అభివృద్ధి మండలి అధ్యక్షుడిగా ఎన్నో ప్రజాహితకరములతయారు చేసి కేంద్రానికి సమర్పించారు రాయలసీమ అభివృద్ధికి ఆయన రూ 100 కోట్ల పథకాన్ని రూపొందించారు

గౌతులచ్చన్న, విశ్వనాథం సంతాపం

హైదరాబాద్, మార్చి 28 తమసహచరుడు సాసనమండలి అధ్యక్షుడు శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య మృతి పట్ల జనతా పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం, సాసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న ఒక సంతాపాన్ని ప్రకటించారు.



పెద్ద కమతాలపై శిస్తు పెంచే ఆలోచన: రాజారాం ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 28 : పెద్ద భూకమతాలపై ఎక్కువ పన్ను విధించే ప్రతిపాదన క్రియాత్మక ఆలోచనలో వున్నట్లు ఆరిక మంత్రి శ్రీ జి. రాజారామ్ నేడు ఉదయం సాసనసభలో 1978—79 తాత్కాలిక బడ్జెట్ పద్దులపై చర్చకు సమాధానమిస్తూ మా చన ప్రాయంగా తెలియ జేసారు.

5 ఎకరాలలోపు మెట్ట, 2½ ఎకరాల నీరాగాగిగల రైతులపై ప్రభుత్వం భూమి శిస్తు రద్దు చసిందని, కాగా పెద్ద కమతాలపై శిస్తు పెంచడాన్ని సభ్యులు హరించి సత్పరిహించాలని శ్రీ రాజారామ్ విజ్ఞప్తి చేసారు.

భూమిపై ఇంకా ఎక్కువ పన్ను విధించే అవకాశం వున్నట్లు ప్రణాళికా సంఘం అభిప్రాయపడుతోందని, దాని కనుగుణంగానే పెద్ద కమతాలపై పన్ను పెంచడం సమంజసం కాగలదని శ్రీ రాజారాం వాదించారు.

అప్పటికి భూమిశిస్తు మన రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలకంటె ఎక్కువని కొందరు సభ్యులు చెప్పిన వివరాలన్ని అర్థికమంత్రి ఖండించారు. మహారాష్ట్రతో పోలిస్తే మన రాష్ట్రంలో భూమిశిస్తు బాగా తక్కువ అని ఆయన వివరించారు.

కతిపయ తీర్మానాలను మూజువాణి వోటుతోను, కొన్నిటిపై వోటింగ్ జరగగా సభవారు త్రోసి వేసారు. అనంతరం 1978—79 సంవత్సర తాత్కాలిక బడ్జెట్ (6నెలల పద్దులు) సభవారు ఆమోదించారు.

ఉపసభాపతి శ్రీ కె. ప్రభాకరరెడ్డి అధ్యక్షస్థానంలో వున్నారు.

ప్రభుత్వం భూములు, నివేశన స్థలాలకు పట్టాలు లాంచ్చిన వ్యక్తులకు భూములు నివేశన స్థలాలు పేద నెలకిరులోగా స్వాధీనపరచడానికి సకల చర్యలు తీసుకుంటున్నట్లు శ్రీ రాజారాం తమ ప్రసంగం కొనసాగిస్తూ లాంచ్చిన వాగ్దానాలను అమలు చెసేందుకు, ప్రజలు తమ ప్రభుత్వం నట్ల చూపిన విశ్వా

(5 వ పేజీ చూడుడు)

రాష్ట్రంలోని 64 వేల గ్రామాలలో 40 వేల గ్రామాలకు అనెక విధాలైన మంచినీటి సదుపాయాలు ఉన్నాయనీ, మిగతా గ్రామాలకు కూడా మంచినీటి సౌకర్యం కల్పించేందుకు శీఘ్రంగా చర్యలు గైకొన గలమని ఆరిక మంత్రి పెల్లడించారు.

వివిధ ప్రాజెక్టుల క్రింద ఈ జూన్‌అఖరులోగా అదనంగా దాదాపు 2500 హెక్టార్ల భూమిని సాగులోకి తేవాలని ప్రయత్నంచేస్తున్నట్లు శ్రీ రాజారాం పేర్కొన్నారు.

సాయంత్రం 4 గంటలకు ప్రారంభం కానవలసిన శాసనమండలి సమావేశం కొరంటేని కారణంగా 10 నిముషాలపాటు ఉపధ్యక్షుడు శ్రీ ముకాపర్ షా వాయిదా వేశారు.

యూనివర్సిటీ కాలేజి సర్వీస్ కమీషన్ ఏర్పాటు

కాలేజి టీచర్లసంఘ సూచన

హైదరాబాదు మార్చి 28 : రాష్ట్రంలోని విశ్వవిద్యాలయ సెనెటులను ప్రజాస్వామ్యయుతంచేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి తెలంగాణా ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ డి. విజయ ప్రసాద హర్షం వ్యక్తం చేసారు. ఈ మార్పులు తెచ్చేముందు కాలేజి టీచర్ల సంఘాల, విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకోవలసిందని ఆయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసారు.

యూనివర్సిటీ సర్వీస్ కమీషన్ ఏర్పాటుకు గురించి ప్రస్తావిస్తూ కాలేజి సర్వీస్ కమీషన్ ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చెసి ఉన్నందున మరో సర్వీస్ కమీషన్ ఏర్పాటుకు మారుగా కాలేజి సర్వీస్ కమీషన్ విస్తృత ప్రతిపదికపై ఏర్పాటు చెసి యూనివర్సిటీకాలేజి టీచర్ల రిక్రూట్‌మెంట్‌కు వీలు కలుగజేయవచ్చునని శ్రీ విజయప్రసాద్ సూచించారు. ఈ కొత్త దానికి యూనివర్సిటీ కాలేజి సర్వీస్ కమీషన్ అనిపేరు పెట్టవచ్చునని సూచించారు.

పోలీసు అధికారుల సస్పెన్షన్

పాట్నా, మార్చి 28: బీహార్‌లోని బిస్రాంపూర్ గ్రామంలో హరిజన సంఘర్షణలు జరిగినట్లు పోలీసులు, బలహీన వర్గాలకు చెందిన హరిజనులు, ఇరువురి మధ్య ఘర్షణలు జరిగినట్లు ఆరోపించారు. ఈ ఘర్షణలు తీవ్రరూపం దాల్చి ఇరువురి మధ్య పరస్పర దాడులు జరిగి ఇద్దరు మరణించారు. ఈ సంఘటనకు సంబంధించి ఇద్దరు పోలీసు అధికారులు సస్పెండ్ చేసారు.

సహకార సంస్థలకు ఎన్నికలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 28 : సహకార సంస్థలలోని సెర్పడ్—ఇన్—చార్జీల కాలపరిమితి మార్చి 31వ తేదీతో పూర్తవుతుందనీ, వారి కాలపరిమితి ఎట్టి పరిస్థితులలోను పొడిగింపబడదని రాష్ట్ర ఆరిక శాఖా మంత్రి శ్రీ జి. రాజారాం శాసన మండలిలో స్పష్టం చేశారు.

1978—79 తాత్కాలిక బడ్జెట్ పై జరిగిన చర్చకు శ్రీ రాజారాం మండలిలో మంగళవారం సాయంత్రం సమాధానమిస్తూ, సహకార సంస్థలకు అతిత్వరలో ఎన్నికలు జరుపబోతున్నట్లు, ఎన్నికల కార్యక్రమాన్ని సహకార శాఖ వారు తయారు చెసారని చెప్పారు.

సమావేశంలో అధ్యక్షులు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య అధ్యక్షస్థానంలో ఉన్నారు.

ప్రణాళికా మొత్తంలో భారీ ప్రాజెక్టులకు కేటాయించిన సొమ్ము మినహాయించగా మిగిలిన సొమ్ములో 10 శాతం సొమ్ము రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కొరకు చేయాలన్న శ్రీ జి. ఎస్. పి. రెడ్డి సూచనను ఆరిక మంత్రి ప్రస్తావిస్తూ, ఈ సంవత్సరం ఆవిధంగా 13 కోట్ల రూపాయలు రాగలవనీ, ఆసొమ్మును రాష్ట్రంలోనివెనుకబడిన ప్రాంతాలకు 5:3:2 నిష్పత్తిపై ఖర్చుపెట్టగలమని చెప్పారు.

వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలు స్థాపించాలని నిర్ణయిస్తే పారిశ్రామికులకు రాష్ట్ర ప్రభుత్వం సాయం చేస్తుందనీ, ఈ సాయాన్ని విస్తృతం చేసి, రాష్ట్రంలో సారి శ్రామిక వికేంద్రీకరణ చేయాలనేది ప్రభుత్వ లక్ష్యమని రాజారాం చెప్పారు.

భూసంస్కరణలు పరిమితమైన కాలంలో అమలు పరచాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని మంత్రి తెలుపుతూ భూసంస్కరణలవల్ల వచ్చిన 15 లక్షల ఎకరాల భూమిలో 11 లక్షల ఎకరాల భూమికి సంబంధించిన కేసులు న్యాయసాలలో ఉన్నాయని తెలిపారు.

రాజ్యసభకు త్రిపాఠీ, పంత్ ఎన్నిక

లక్నో, మార్చి 28 : ఉత్తరప్రదేశ్ శాసన సభ నుండి రాజ్యసభకు జరిగిన ఎన్నికలలో జనతా అభ్యర్థులు 9 మంది, కాంగ్రెసు అభ్యర్థి ఒకరు ఇందిరాకాంగ్రెసు అభ్యర్థి ఒకరు ఎన్నికయినారు.

ఎన్నికయిన ప్రముఖులలో రాజ్యసభలో ఇందిరాకాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ కమలాపతి త్రిపాఠి, కాంగ్రెసు పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ కె. సి. పంత్, జనతాపార్టీ నాయకుడు శ్రీ సురేంద్రమోహన్ వున్నారు.

జనతా అభ్యర్థులు తొమ్మిదిమంది, కాంగ్రెసు అభ్యర్థి, ఇందిరాకాంగ్రెసు అభ్యర్థి మొదట లెక్కింపులోనె ఎన్నికయినారు. మొత్తం 19 మంది పోటీ చేసారు. వీరిలో ఇండిపెండెంట్ అభ్యర్థి కుమారి సారదాదేవిని జనతాపార్టీ బలపరచింది. మరో 7 మంది ఇండిపెండెంట్లుగా పోటీ చేసారు.

సర్పంచ్ హత్యపై అక్కుణ్ ఆరోపణ : ఇందిరా కాంగ్రెసు ఎంఎల్ఎ. ఖండన

హైదరాబాద్, మార్చి 28: మహాదేవపూర్ గ్రామసర్పంచ్ హత్య విషయంలో జనతా నాయకుడు శ్రీ బంగారు లక్ష్మణ్ దెసిన ఆరోపణను ఇందిరా కాంగ్రెసు శాసనసభ్యుడు శ్రీ బి. కిష్టయ్య ఖండించారు

సర్పంచ్, సారిజనుల మధ్య చాల కాలంగా భూమి తగాదా వున్నదని ఆయన నేడు ఒక ప్రకటనలో తెలియ జేసారు. ఈ హత్య సంఘటనలో ఏ పార్టీకి సంబంధంలేదనీ దీనికి రాజకీయపు రంగుపులమటం మంచిదికాదని ఆయన చెప్పారు.

వాతావరణం

హైదరాబాదు, మార్చి 28: నగరంలో నేటి వాతావరణ వివరాలు గరిష్ట ఉష్ణోగ్రత 36 సెం కనిష్ట ఉష్ణోగ్రత 23 సెం గాలిలో తేమ 32 శాతం

భూ సంస్కరణలను మనస్ఫూర్తిగా అమలు చేసేందుకు దీక్ష : మంత్రి హోమీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధిరు.)

హైదరాబాదు, మార్చి 28: రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ గెడ్డం రాజారాం పాసన సభలో అదనపు పద్దుల ఖర్చు బిల్లుపై చర్చకు సమాధానమిస్తూ భూసంస్కరణలను మనస్ఫూర్తిగా అమలుచేయ్యు తమ ప్రభుత్వం దీక్ష వహించినదనీ, నిరీక్షకాలంలో జరుపుతుందనీ ప్రభుత్వవిధానాన్ని పునరుద్ఘాటించారు. 13 లక్షల ఎకరాల మిగులుభూమి న్యాయస్థానాల, వివాదాలలో ఉన్నదని గూడా సభ్యులు గుర్తించాలని హెచ్చరించారు.

అడనపు పద్దులక్రింద కొత్త పనులు, హెచ్చయిన ఖర్చులు ఉంటాయని మంత్రి చెబుతూ 54 కోట్ల 52 లక్షల రూ. ల సుఫాను బాధితులకు పంచించవున్నారు. బియ్యం, గోధుమ క్రింద పన్నురూపంలకి ఇచ్చినది పాతికకోట్లనీ, అద్దాన్ను ఖర్చుక్రింద పెట్టుకొన్న దాంట్లో సగబైకోట్ల దాకా కేంద్రం ఇవ్వవలదనీ మిగతాది కూడా ఇస్తారనీ చెప్పారు. గ్రామాల నీటి భద్రతకు 1 స్థర కోట్ల రూ.లు వెచ్చించాలనే ప్రభుత్వం ఆ సమస్యపై ఎంత త్రీవ కలిగి ఉన్నదో గ్రహించాలన్నారు. కేంద్రం ఇచ్చిన సహాయాన్ని గూర్చి శ్రీ లక్ష్మన్న గుచ్చి గుచ్చి అడగ్గా వారు చేసిన సహాయం మంత్రి చెప్పి నప్పుడు అధికారపక్ష సభ్యులంతరు సిగ్గుపడ్డ అని అరి రు. రాష్ట్ర ప్రభుత్వం 200 కోట్లపై చిలుకు సహాయం అడగిన దన్నారు. సహాయం ఢిల్లీలో ఈ మధ్య వచ్చిన తుఫానుకు 30 మంది చనిపోయిన ఉదంతాన్ని మంత్రి ఉదహరించి అక్కడివారి కిక్కడి తుఫాను అంచెనా లేదన్నారు. కేంద్రానికి వివరించావా అని అన్న అడగ్గా ఆరడి ప్రజకు అన్నా మని మంత్రి వివరించారు. ప్రమాదులు ఏమి పారు.

విద్యుచ్ఛక్తి బోర్డు డిప్లొమా ఇంజనీర్ల సమ్మె నోటీసు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 28 : రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలిలోపనిచేసే 3వేల మందిడిప్లొమా ఇంజనీరు సంఘం తమన్యాయమైన కోర్కెలు అమోదించని పక్షంలో ఏప్రిల్ 10వ తేదీ నుండి సమ్మె చేయగలమని, విద్యుచ్ఛక్తి మండలికి తాఖీదు పంపారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ పి. గోపరన్ రెడ్డి (ఎం. ఎల్. ఎ.) ప్రధాన కార్యదర్శి శ్రీ కె. సుధాసూదన రెడ్డి నేట మధ్యాహ్నం ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ సమ్మె రోజున కొంతమందితో సంఘం సభ్యులు నిరాహార దీక్షకూడా ప్రారంభించగలరని తెల్పారు.

ఉప్పల్లూమా ఇంజనీర్ల సమస్యల పరిష్కారానికి, విద్యుచ్ఛక్తి మండలి పూనుకోవట్లయితే సాధ్యతిక సమ్మె జరుపగలమని వారు చెప్పారు. పై సాయిలో గ్రాడ్యుయేట్ ఇంజనీర్లకు ఇగువ సాయిలో సాంకేతిక పరిజ్ఞానం లేని వారు ఉన్నారు. డిప్లొమా ఇంజనీర్లు నష్టపోతున్నారని వారు చెప్పారు.

సెక్షన్ ఆఫీసర్ల మోటన్‌ల విషయంలో డిప్లొమా ఇంజనీర్లను పూర్తిగా నిర్లక్ష్యం చెస్తున్నట్లు వారు ఆరోపించారు.

దేశంలో ఏ విద్యుచ్ఛక్తి మండలి కూడా డిప్లొమా ఇంజనీర్ల పట్ల ఇలువంటి వైఖరి చూపడం లేదని శ్రీ గోపరన్ రెడ్డి అన్నారు.

కిస్కాకు ర్రీకా కేసు విచారణ

న్యూఢిల్లీ మార్చి 29: కిస్కాకుర్రీ హత్యకేసు విచారణ నేడు అడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీ ఎ. ఎన్. వర్మా కోర్టులో ప్రారంభమైంది. సంజయ్‌గాంధి మాజీ కేంద్ర మంత్రి వి. సి. శుక్లా తాఖీదు నిరోధ చట్టం క్రింద విచారణ జరపాలని వాదించారు.

ఈ చిత్రనిర్మాత, పార్లమెంటుసభ్యుడు శ్రీ అమృతనహాత తమను పూర్వ కేంద్ర ప్రభుత్వంపై పెట్టిన కేసును ఉపసంహరించుకోమని వి.సి. శుక్లా అప్పట్లోతమను బెదిరిస్తూ వుండేవారని కోర్టుకు చెప్పారు. శ్రీమతి ఇందిరా గాంధి చేసిన అధికార దుర్వినియోగం చూసి తమకు ఈ చిత్రాన్ని నిర్మించాలని ఆలోచన వచ్చినట్లు చెప్పారు.

సచివాలయం వద్ద నిరుద్యోగుల పికెటింగ్: 150 మంది నిర్బంధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 28 : నిరుద్యోగ సంఘర్ష సమితి అధ్వర్యాన 500 మంది యువకులు మంగళవారం సచివాలయం ఎదుట పికెటింగ్ చేసిన పుడు పోలీసులు ప్రదర్శకులను కొట్టి, 150 మందిని పోలీసు వాహనాలలో తీసుకు వెళ్ళి నట్లు సర్దార్ పటేల్ యువక సంఘ నిర్వాహక కార్యదర్శి శ్రీ ఎల్. కృష్ణారెడ్డి ఒక పత్రికా ప్రకటనలో తెలియజెసారు.

'నిరుద్యోగ సంఘర్ష' సమితి అధ్వర్యాన కన్వీనర్ శ్రీ ఆర్. రాంరెడ్డి, జాయింట్ కన్వీనర్ శ్రీ ఎ. ని వత్సల రాయణ నాయకత్వంలో 500 మంది యువకులు, విద్యార్థులు, అప్రెంటిస్‌లు ఉద్యోగాలు కల్పించాలనీ లేనిచో నిరుద్యోగభత్యాన్ని కోరుతూ సచివాలయం ముందు ఉదయం 10—30 గంటలకు పికెటింగ్ జరిపినట్లు ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

ప్రదర్శకులు 'అవినీతిని నిర్మూలించాలి' 'ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజీలలో జాప్యాన్ని నివారించాలి', 'నియామకాలకు వయోపరిమితి రద్దు చేయాలి', 'ఉద్యోగాలు స్థానికులకు ఇవ్వాలి', 'సరోజిని నియామకాలు ఆపు చేయాలి', 'అప్రెంటిసులను తప్పకుండా సర్వీసులోకి తీసుకోవాలి' అనే నినాదాలుగల అట్టలను పట్టుకొని సచివాలయం ముందు రాగానే గేటులు మూసివేసినట్లు పోలీసులు ప్రదర్శకులను కొట్టి, వాహనాలలోకి ఎక్కించుచున్నారు. అయిన ప్రకటనలో వివరించారు. శ్రీ ఆర్. రాంరెడ్డిని సివిల్ డ్రస్‌లో ఉన్న పోలీసు నిర్దాక్షిణ్యంగా కొట్టినట్లు ఆయన ఆరోపించారు.

ఈ పికెటింగ్ అరగంట జరిగింది. రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

ఈ విషయంలో పోలీసు వైఖరిపట్ల శ్రీ కృష్ణారెడ్డి తమ నిరసనను తెలిపారు.

పార్లమెంటరీ కార్యదర్శులకు అధికారాలు: తెన్నేటి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 28 : పార్లమెంటరీ కార్యదర్శులకు చట్టరీత్యా ప్రభుత్వాధికారాలను సంక్రమింప జేయాలని, ఆవిధంగా సంక్రమింపజేయకపోతే న్యాయసాలలో వారి ఉత్తర్వులు రద్దయ్యే ప్రమాదం ఉన్నదని ఆంధ్రప్రదేశ్ జనతాపార్టీ అధ్యక్షులు, శ్రీ తెన్నేటి విశ్వనాథం ఆంధ్రపత్రిక ప్రతినిధి జరిపిన గోష్ఠిలో తెలియజేసారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో రాజాజీ మంత్రి వర్గంలో తెన్నేటి పార్లమెంటరీ కార్యదర్శిగానూ, ప్రకాశం మంత్రివర్గంలో చీఫ్ పార్లమెంటరీ కార్యదర్శిగానూ వ్యవహరించి, తర్వాత ఆంధ్రలో ఆరికమంత్రిగానూ నిర్వహించిన తమ అనుభవాలను శ్రీ విశ్వనాథం ఈ గోష్ఠిలో వెల్లడించారు. శ్రీ విశ్వనాథం ఇల్లా చెప్పారు : "పార్లమెంటరీ కార్యదర్శుల వ్యవస్థ ఇంగ్లండులో ఉన్నది. 1937వ సంవత్సరంలో శ్రీ రాజాజీ మంత్రిగా ప్రప్రథమంగా ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఈ వ్యవస్థను ప్రారంభించారు. పదవులు లేవు. అయి - పార్లమెంటరీ కార్యదర్శుల అధికారాలు ఎంతవ కూ — అంటే ఇంగ్లండులోని సంప్రదాయం చూసినా— మంత్రి ఎంతవరకూ అధికారం ఇస్తే అంతవరకే అని లింది. ఆ కారణంచేతనే అప్పట బ్యూరాక్రసీ వారు తమ చేతుల్లో అధికారి పూచీలు తగ్గుతాయని, దానికి సహకరించారు. ప్రకాం ఏ పార్టీకి ఇష్టమైనదని, గట్టిగా వ్యతిరేకించారు. రాజాజీ పదవీచ్యుతుడైన తర్వాత ప్రకాం మంత్రి వర్గంలో పార్లమెంటరీ కార్యదర్శులు ఉండేవారు. అయితే వారికి ఎటువంటి అధికారాలు లేవు. పార్లమెంటరీ కార్యదర్శులకు అధికారాలు కల్పించడం అనేది ఆ పార్టీ అధ్యక్షుడు, మంత్రి వర్గం ఇష్టంపై ఆధారపడి వుంటుంది. ఇప్పుడు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు ప్రకటనలు!

కావలెను

ఆంధ్రప్రదేశ్ లో ఇంధనశాఖ, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బోర్డు, ఇరిగేషన్ శాఖ, ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ పట్టణ రవాణా సంస్థ, ఆంధ్రప్రదేశ్ పట్టణ మౌలిక సదుపాయాల సంస్థ, ఆంధ్రప్రదేశ్ పట్టణ అభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ పట్టణ గృహ నిర్మాణ సంస్థ, ఆంధ్రప్రదేశ్ పట్టణ నీటి సరఫరా మరియు పారుదల సంస్థ, ఆంధ్రప్రదేశ్ పట్టణ ఆస్తుల నిర్వహణ సంస్థ, ఆంధ్రప్రదేశ్ పట్టణ పారిశుధ్య సంస్థ, ఆంధ్రప్రదేశ్ పట్టణ పచ్చదనం సంస్థ, ఆంధ్రప్రదేశ్ పట్టణ ఆరోగ్య సంస్థ, ఆంధ్రప్రదేశ్ పట్టణ విద్యుత్ సంస్థ, ఆంధ్రప్రదేశ్ పట్టణ సమాచార సంస్థ, ఆంధ్రప్రదేశ్ పట్టణ పరిపాలన సంస్థ, ఆంధ్రప్రదేశ్ పట్టణ ఆర్థిక సంస్థ, ఆంధ్రప్రదేశ్ పట్టణ పరిశోధన సంస్థ, ఆంధ్రప్రదేశ్ పట్టణ శిక్షణ సంస్థ, ఆంధ్రప్రదేశ్ పట్టణ సాంకేతిక

నర్సాపురం తాలూకా రైతుల దైన్యస్థితి: ధాన్యానికి గిరాకీలేని పరిస్థితి

నర్సాపురం, మార్చి 28 : నర్సాపురం తాలూకాలో ఎరువులు, క్రిమిసంహారక మందులు మున్నగు వాటిని అధికంగా వ్యయం చేసి 80 వేల ఎకరాల్లో రైతులు రెండవ పంటను వేశారు.

ధాన్యం మార్కెట్‌లోనికి రావడం ప్రారంభించింది. ప్రభుత్వం ప్రకటించిన ధరలు 69 కాగా, మిల్లు యజమానులు రు 58 లు మాత్రమే ఇవ్వడంకుకు సిద్ధపడుతున్నారు. అదికూడా డబ్బు వెంటనే చేతికి ఇవ్వడంలేదు.

ఈ పరిస్థితుల్లో రైతులు లబ్ధగా బ్రోకర్లకు గురి అవుతున్నారు. అది ఇలా ఉండగా రైతులపై రెవిన్యూ అధికారులు దేనింపు ఎక్కువ అవడంతో వారు దిక్కుతోచని రీతిలో కొట్టుమిట్టాడుతున్నారు.

రెవిన్యూవిమాళ్లను వాయిదా వేయాలని, ధాన్యాన్ని కొనుగోలుచేసేందుకు కేంద్రం ఆవరణ సంస్థ ముందుకు రావాలని రైతులు కోరుతున్నారు, ధాన్యం అమ్మకం అయ్యేవరకైనా ప్రభుత్వం కంత ఉదారంగా వ్యవహరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. (న్యు. పి.)

త్రిశూలంలో ఉగాది కల్యాణోత్సవాలు

హైదరాబాదు, మార్చి 28 : శ్రీశైల బ్రహ్మోత్సవములో శ్రీ కాళియాపై ఉగాది ఉత్సవాలు ఏప్రిల్ 5వ తేదీ బుధవారం నుండి 9వ తేది ఆదివారం వరకు జరుగుతాయి. ఉగాది నాడు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామికి కల్యాణోత్సవం రథోత్సవము చేస్తారు. ప్రతిరోజు దేవతామూర్తులకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు, పూలేగింపులు, అలంకారాలు చేస్తారు. 5వ తేది సాయంత్రం వీరగంధ వెంకటయ్యవారి హరికథ, 6 సాయంత్రం తేదీ శ్రీలక్ష్మి భాగవతరిణి, కాలక్షేపం, 7వ తేది కీర్తన కందిరవ మహాదేవస్వామి వెంకటాచారి గార్లచే హరికథలు, 8వ తేది కుమారి లక్ష్మి భాగవతరిణి హరికథ. 9వ తేది నామిండ సరస్వతి భాగవతరిణి హరికథ కాలక్షేపము జరుగుతాయి.

ఉగాది నాడు శ్రీ భ్రమరాంబ కల్యాణోత్సవానికి దేవాదాయశాఖ మంత్రి శ్రీ వీరభద్రావనేని వెంకటనారాయణ కమీషనరు శ్రీ కె. పురుషోత్తమనాయుడు హాజరు కాగలరు. ఉగాది ఉత్సవాలకు యాత్రికులకు మంచి ఏర్పాటులు జరుగుతున్నాయనీ శ్రీశైలం వరకు గూడా భక్తులు వస్తూ ఉండగలరనీ కార్యనిర్వాహణ అధికారి శ్రీ కె. శేషయ్య తెలియచేస్తున్నారు.

అప్పు అభించును

రు. 20,000 లు అంతకుమించి, సరళమైన పద్ధతి పరియు మిలభ వాయిదాలపై భవనములు, భూములు, షెడ్లు, పారిశ్రామిక యంత్రాలు, మిల్లులు, ఫ్యాక్టరీలు, ప్రైవేటు లిమిటెడ్, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు, హౌసింగ్ బ్యాంకుల హామీలపై లభించును. వ్రాయండి లేదా నేరుగా సంప్రదించండి :

Supreme Corporation
(Bankers)
F-15, 'Everest' 7th Floor,
near Famous Cine Laboratery
Tardeo Road, Bombay 400034
Phone : 385126



హైదరాబాదులో ఫీజు పరిక్రమిక చేత్తలకు లక్షు పరిక్షలు విస్తరణ శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ డైరెక్టర్ శ్రీ ఎస్. వి. ఎస్. శర్మ తదితర అధికారులు స్వాగతం చెబుతున్న దృశ్యం.

ఎన్నికల ఫలితాలు ఇందిర వ్యక్తిగత విజయం కాదు: చవాన్

కోకోడ్, మార్చి 28 : ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఇందిరాకాంగ్రెస్ విజయం శ్రీమతి గాంధీ వ్యక్తిగత జయమని వారంలో జరిగిన లోకసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ బి. వి. చవాన్ అన్నారు.

గత ఏడాది లోకసభ ఎన్నికలలో తమ రాష్ట్రాలలో కాంగ్రెస్ అత్యధిక సీటాలు గెల్చుకున్నదని, ఉత్తరాదిలో వోడిపోయిందని ఆయన అదివారం రాత్రి ఇక్కడ పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

శ్రీమతి గాంధి అందరూ తన మాట వేదవాక్కు పరిసి తిని పాటించుకోవడానికి కాంగ్రెసును చీల్చారని అంటూ, అంతరిక ప్రజాస్వామ్యం అవసరం అనివారికి కాంగ్రెసులో స్థానం లేదని శ్రీ చవాన్ స్పష్టం చేశారు.

ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల ఫలితం వల్ల నిరుత్సాహపడవద్దని, పార్టీ, దేశం అభివృద్ధికి కార్యకర్తలు దీక్ష వహించి పని చేయాలని ఆయన కోరారు.

జనతాపార్టీ గురించి ప్రస్తావించి ఆపార్టీకి ఒక విధానం గాని, కార్యక్రమం గాని ఉన్నట్టు కన్పించలేదని శ్రీ చవాన్ విమర్శించారు. నిర్బంధ నిధి ధనాలు లేక పార్టీ దేశాన్ని సమర్థవంతంగా పరిపాలించలేదు అయినా అన్నారు.

అనంతరం శ్రీ చవాన్ గిడంగూర్ సేవ చేయడం సంతోషం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, జనతాపాలన పోయిందని ప్రభుత్వం ఏర్పరచి తర్వాత పార్టీ ఏర్పాటు చేసుకున్నారని ఆయన తరువాత చెప్పారు. నిజం గ్రామాల కరువులో జనతాపార్టీ అసెంబ్లీ, లోక్. యుద్ధ. ఇతర ప్రజాప్రతినిధులు అపార్టీ పార్టీకలు పాలనలో అధికారం పీఠంలో ఉన్నారనీ, పాలించిన పార్టీ దేశానికి సేవలు చేయలేదని శ్రీ చవాన్ అభిప్రాయపడ్డారు.

సునీల్ గవాస్కర్ చెల్లెలితో విశ్వనాథ్‌ను వివాహం

బొంబాయి, మార్చి 27 : ప్రముఖ క్రికెట్ ఆటగాడు జి. ఆర్. విశ్వనాథ్, కుమారి కవితా గవాస్కర్‌ను ఇక్కడ బొంబాయిలోనివారి సమాజంలో పెండ్లి వివాహం చేసుకొన్నారు. కుమారి కవితా గవాస్కర్, ప్రముఖ టెస్టు ఆటగాడు సునీల్ గవాస్కర్‌కు చెల్లెలు. ఈ వివాహానికి పెద్ద క్రికెట్ ఆటగాళ్లు క్రీడాధికారులలో సహా అంతర్జాతీయ ఆటగాళ్లు పలువురు హాజరయ్యారు.

అణ్వస్త్ర రహిత మండలాల ఏర్పాటు

భారత్ వైఖరిపై వాజపాయి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 28 : దక్షిణాసియా దేశాలు, మరే పరిసర ప్రాంతాన్నైనా మాత్రమే అణ్వస్త్ర రహితమండలంగా ప్రకటించడానికి భారత్ వ్యతిరేకతను విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ వాజపాయి సోమవారం పునరుద్ఘాటించారు.

ప్రపంచం అంతా అణ్వస్త్ర రహితం కావాలని భారత్ కోరుకొంటుంది, కొన్ని ప్రాంతాలను అణ్వస్త్ర రహితమండలాలుగా ప్రకటించినంత మాత్రాన ప్రపంచానికి అణ్వస్త్ర ప్రమాదం తగ్గినట్లు కాలేదని భావిస్తోందని ఆయన అన్నారు. పైగా అణ్వస్త్రాలున్న రాజ్యాలకు ఇండాంతరాలకు ఈ అస్త్రాలను ప్రయోగించేసామర్థ్యం ఉన్నదంటే ఇతర చోటాల్లో వాటికి ఎక్కువ ఆదిక్యత లభిస్తుందని అయన అన్నారు.

వర్ధమాన సమాజాల అధ్యయన కేంద్రం ఏర్పాటు చేసిన సదస్సులో శ్రీ వాజపాయి ప్రసంగించారు.

ఆగ్నేయ రైల్వే

1 ఏప్రిల్ 1978 నుండి అమలులోనికి వచ్చు వేసవి టైమ్‌టేబుల్‌లోని కొన్ని ముఖ్య అంశములు

1. WW/2VW. వాల్తేరు–విజయనగరం మధ్యలో :

18—2—78 నుండి వాల్తేరు, విజయనగరం మధ్య ఒక జత స్థానిక రైళ్లు ప్రవేశపెట్టబడును. ఈ రైళ్లు వరిగే సమయాలు వేళలు ఈ క్రింద ఇవ్వబడినవి.

2 VM		1VW	
[illegible] గం. బయ	వాల్తేరు	బయ	07.30 గం.
[illegible] గం. బయ	విజయనగరం	బయ	05.30 గం.

2. 143 ఎ.అప్/144 ఎ. డౌన్ పూరి–జార్కెలా పిక్నిక్ ఎక్స్‌ప్రెస్

తేదీ 29—1—78 నుండి పూరి మరియు జార్కెలా మధ్య ఒక జత పిక్నిక్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్రవేశపెట్టబడినవి. ఈ జత రైళ్లు కళింగ ఎక్స్‌ప్రెస్‌లు విధానములోనే నడుపబడుతుంది. ఈ క్రింద సమయాలవ్వబడినవి.

143 ఎ.		144 ఎ. ఆపుమ	
18.45 గం. బయ	పూరి	బయ	10.35 గం.
09.35 గం. బయ	జార్కెలా	బయ	17.50 గం.

3. ప్రయాణముల సంఖ్య పెంపు

హావడా—అహమదాబాద్ ఎక్స్‌ప్రెస్.

నం. 184 అప్ / 183 డౌన్ హావడా—అహమదాబాద్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు 1—4—78 నుండి వారంలో రెండు రోజులకు బదులు మూడు రోజులు ప్రయాణమును కొనసాగుతుంది. ప్రయాణపు రోజులు ఈ క్రింది ప్రకారం ఉండును.

హావడా నుండి— మంగళ, గురు, ఆదివారములు.

అహమదాబాద్ నుండి— బుధ, శుక్ర, ఆదివారములు

4. వేగము పెంచబడిన రైళ్లు

ఈ క్రింది ఎక్స్‌ప్రెస్ పరియు పాసింజరు రైళ్లు వేగము పెంచబడినది.

(1) 51 అప్ రాయపూర్—వాల్తేరు లింక్ ఎక్స్‌ప్రెస్— 35 నిముషములు (2) 52 డౌన్ వాల్తేరు—రాయపూర్ లింక్ ఎక్స్‌ప్రెస్ 30 నిముషములు. (3) 440 అప్ టాటానగర్—అహమదాబాద్ పాసింజరు 35 నిముషములు. పైవాటితోబాటు పరికొన్ని రైళ్ల వేగము కూడా 10 నుండి 20 నిముషముల వరకు వేగము పెంచబడినది.

5. కొత్త కనెక్షనులు

1. 9 అప్— స్టీల్ ఎక్స్‌ప్రెస్ టాటానగర్ వద్ద 89 అప్ బోకారో స్టీల్ సిటి—మద్రాసు ఎక్స్‌ప్రెస్‌కు కనెక్షన్ అందించును.

6. రైళ్ల సర్వీసులో మార్పు

1. 230 డౌన్ వాల్తేరు—రాయపూర్ పాసింజరు, ప్రయాణికులకు ఎక్కువ సౌకర్యముగా ఉండేందుకుగాను రాయపూర్‌లో 08:55 గంటలకు బయలుదేరి దుర్గ్‌కు 10.10 గంటలకు చేరును.

2. 219 అప్ పూరి—వాల్తేరు పాసింజరు ప్రయాణికులకు మరింత ఎక్కువ సౌకర్యము చేసేందుకుగాను కొద్ది ఆలస్యంగా బయలు విధంగా వేళలు మార్పు చేయబడినది.

3. 220 డౌన్ వాల్తేరు—పూరి పాసింజరు ప్రయాణికుల సౌకర్యార్థం వాల్తేరు నుండి కొద్దిగా ముందుగా బయలుదేరునట్లు మార్చబడినది.

4. 352 డౌన్— గోహా— బరగోపూర్ పాసింజరు ఛాయిబసా—రాజఖరస్వాన్ మధ్య ప్రయాణికులకు మరింత సేవ చేయుటకు గాను కొద్ది ఆలస్యంగా బయలుదేరునట్లు మార్చబడి టాటానగర్ వద్ద 12 డౌన్ అప్పర్ క్లాస్ ఎక్స్‌ప్రెస్‌కు కనెక్షను అందించును.

5. 1 ఇ. ఎస్. జర్నగుడా—సంబల్‌పూర్ లోకల్ విద్యార్థులకు వీలుగా ఉండేటట్లు కొద్ది సమయము ముందుగా బయలుదేరును.

7. కొత్త పోర్టుల ఏర్పాటు

1. 9 అప్ 10 డౌను, జగన్నాథ్ ఎక్స్‌ప్రెస్‌కు జాజిపూర్ వద్ద హాల్టింగ్ ఏర్పాటుచేయబడినది.

2. 30 అప్/29 డౌను హావడా—బొంబాయి ఎక్స్‌ప్రెస్ లు 26—1—78 నుండి టిల్డా మరియు కలియా వద్ద ప్రయోగాత్మకంగా హాల్టులు ఇవ్వబడి ప్రవేశపెట్టబడినది.

3. 209 అప్ 210. అల్వార్—పూరి పాసింజరులకు 1—1—78 నుండి కటియా వద్ద హాల్టు ఏర్పరచబడినది.

4. 314 డౌను గోహా—హావడా పాసింజరుకు పత్రగాచి వద్ద హాల్టు ఏర్పరచబడినది.

5. 51 అప్ / 52 డౌను లింక్ ఎక్స్‌ప్రెస్‌కు బాగ్బహార వద్ద హాల్టులు ఏర్పరచబడినవి.

8. త్రూ & సెక్షనల్ కోచీలు

137 అప్ బట్టిఫుర్ ఎక్స్‌ప్రెస్ దార్భాబిలాస్‌పూర్—బిలాసపూర్ నడుపుచున్న త్రూడ్ స్లీపర్ కోచీలు విజాయనగరం వరకు నడుపబడును.

9. సర్వీసుల పొడిగింపు

1. 373 గోండియా— తూర్పు పాసింజరు 374 తూర్పు— గోండియా పాసింజరు నం 6—3—78 నుండి జోంగ్లాపూర్ మరియు దుర్గ్ వరకు పొడిగించబడినవి.

2. నం. 10 మెజదాలోకల్ వస్తుకూడా వరకు పొడిగించబడినది.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్

శ్రీకాకుళం జిల్లా చెరకు రైతుల దీనావస్థ

విశాఖపట్టణం, మార్చి 28 : శ్రీకాకుళం జిల్లాలోని 18 వేల రైతులు, సీతానగరం చక్కెర కర్మాగారానికి చెందిన 8 వందల మంది కార్మికులు సిబ్బంది పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడింది.

రైతులకు గత ఏడాది చెరకు బకాయిలు చెల్లించబడలేదు. సీతానగరం చక్కెర కర్మాగారాన్ని స్వాధీనం చేసుకుంటామన్న వాగ్దానం కూడా ప్రభుత్వం నిలబెట్టుకోలేదు.

చక్కెర కర్మాగారాల మంత్రి శ్రీనీ. దామోదరం సంజీవయ్య శాఖ మంత్రి శ్రీ కె. వి. ఆర్. పి. పట్టాభిరామారావు చెరకు రైతులు ఫ్యాక్టరీ సిబ్బంది ప్రతినిధి బృందం భీమసింగు చక్కెర కర్మాగారం వద్ద కలుసుకొని, కర్మాగారాన్ని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవడం తిరిగి పనిచేసేటట్లు చేయడంలో తమ వలుకుబడిని వినియోగించవలసిందిగా మాత్రంలను అర్థించారు.

పరిస్థితి తీవ్రత ప్రభుత్వానికి తెలుపనని, ఈ ఏడాది అంతంలో తిరిగి చెరకు అదే సీజనులోగానే ఫ్యాక్టరీ పనిచేసేటట్లు చేయడానికి పట్టుదలతో ఉన్నదని ప్రతినిధి వర్గానికి మంత్రి శ్రీ బాను తెలియజేశారు.

పూర్వపు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వాగ్దానం చేసిన విధంగా ఫ్యాక్టరీని పనిచేసేటట్లు ప్రభుత్వం చేయలేకపోయిందని, రైతులు పస్తులు ఉండవలసి వస్తున్నదని చెరకు రైతుల సంఘం అధ్యక్షుడు శ్రీ జి. వెంకటరావు చెప్పడంచారు.

గత ఏడాది చెరకుకు యివ్వవలసిన బకాయిలను రు. 22 లక్షలు చెల్లించక పోవడమే గాక, బ్యాంకులకు రైతులు చెల్లించాల్సిన తమ అప్పులు కూడా యాజమాన్యం రైతుల నుండి వసూలు చేసి, బ్యాంకులకు చెల్లించలేదని, దానితో జనులే తీవ్ర బాధలకు గురవుతున్న రైతులపై యిప్పుడు బ్యాంకుల వారు తమ రుణాల వసూలు నిమిత్తం నోటీసులు అందజేస్తున్నారనీ ఆయన మంత్రికి విన్నవించారు. బోర్డు కర్మాగారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నా అనంతరం సీతానగరం కర్మాగారానికి చెందిన రు. 130 లక్షల రుణాన్ని బదలాయించేందుకు ఫ్యాక్టరీ యాజమాన్యానికి పూర్వపు ప్రభుత్వంకి మధ్య కుట్ర జరిగిందనే భయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

భీమసింగి కర్మాగారంలో ఒకటర్నులులో ఏర్పడిన లోపం మూలంగా 30 లోడుల పాటు తుప్పుంది ఏర్పడిందని మంత్రికి తెలియజేయబడింది. ఆయనప్పటికీ 8 వేల టన్నుల చెరకు అడిగేట్లు ఏం. జి. శ్రీరాజా మంత్రికి చెప్పారు. పిలో రెండు సెంట్రిఫ్యూగల్ మిల్లులు ద్వారా స్థానికులు 1250 టన్నుల మంచి 1400 టన్నుల వరకు అడిగేట్లు జరుగుతుందని కూడా ఆయన చెప్పారు.

గత రెండు నెలల్లో మంచి లోజారి భత్యంపైనే పని చేస్తున్న 450 మంది సిబ్బంది పర్మినెంటు కార్యాలలో చేయాలని, వైద్యం సమర్థవంతమైన అవసరాలు కూడా తమకు లేవని, రెండవ దేశం నిర్మాణక సంఘం సిఫారసులను అమలు చేయాలని సిబ్బంది సంక్షేమ విజ్ఞప్తి చేశారు.

మహారాష్ట్ర నుండి రాజ్యసభకు 7 గురి ఎన్నిక

బొంబాయి, మార్చి 28 : మహారాష్ట్ర నుండి రాజ్యసభకు కాంగ్రెసు అభ్యర్థులు డా. రఫీక్ జకరియా, శ్రీ ఏ. జి. కులకర్ణి, కాంగ్రెసు (ఐ) అభ్యర్థులు శ్రీమతి సుశీల అదివారేకర్, శ్రీ ఎం. కె. వి. సాయ్, జనతా అభ్యర్థులు శ్రీ జి. కె. భగత్, శ్రీ సదాశివరావు గాయికవాడ్, శ్రీ బి. డి. కోలర్‌గడే ఎన్నికయ్యారు.

శ్రీ వి. కె. పాటిల్, మరో యిద్దరు ఇండిపెండెంటు, శ్రీ మహావీర్ చంద్ గోలి, శ్రీ దత్తాయు. వి. బోలే ఈ ఎన్నికలో వోడిపోయారు.

ఇన్సూరెన్స్ ఫీలు సిబ్బంది సమ్మె విరమణ

న్యూఢిల్లీ, మార్చి 28 : ఇన్సూరెన్స్ ఫీల్డు సిబ్బంది గత 20 రోజులుగా జరుపుతున్న ఆందోళనను సోమవారంనుండి విరమించుకొన్నారని భారత ఇన్సూరెన్స్ ఫీల్డు సిబ్బంది జాతీయ సమాఖ్య ఒక ప్రకటనలో తెలియజేసింది. సమాఖ్య ప్రతినిధులు, ఆర్థికమంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్‌తో చర్చలు జరిపిన దృష్ట్యా సమ్మె విరమించుకోవాలని నిర్ణయించారు. వారికి సంబంధించిన కొన్ని డిమాండ్లు రూపొందించేందుకు ఏప్రిల్ 10 న త్రైపాక్షిక చర్చలు జరుగుతాయి.

పెద బీరవల్లిలో అగ్ని ప్రమాదం : రు. 90 వేలు నష్టం

మదిర, మార్చి 28 : ఇటీవల మదిర తాలూకా, పెదబీరవల్లి గ్రామంలో సంభవించిన అగ్ని ప్రమాదంలకి 43 యిళ్లు పూర్తిగా కాలిపోయాయి. ఈ ప్రమాదంలో రు. 90 వేల ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా!

ఈ సందర్భంగా నిరాశ్రయులైన వారికి మదిర తహశీలుదారు శ్రీ ఎల. రామచంద్రమూర్తి 32 బస్తాల బియ్యం, రు. 6450 లు పంపిణీ చేశారు.

మల్లోత్రా రాజీనామా ఉపసంహరణ

న్యూఢిల్లీ, మార్చి 28 : ఢిల్లీ ప్రదేశ్ జనతా పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన శ్రీ విజయకుమార్ మల్హోత్రా తమ రాజీనామాను ఉపసంహరించుకున్నారు.

ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ మరియు సిటీ కౌన్సిల్ సభ్యులనేకులు శ్రీ మల్హోత్రా తమ రాజీనామాను ఉపసంహరించుకునే వరకు కదిలేదిలేదని ఆయన నివాసం ముందు బైఠాయించిన మీడియా ఆయన ఈ చర్య తీసుకున్నారు.

అంతకుముందు పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్‌కూడ ఆయనకు ఫోనుచేసి రాజీనామాను ఉపసంహరించుకోవలసిందని ఒత్తిడి చేసారు.

ఘట్‌కేసర్‌లో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి డి. చెన్నారెడ్డి.

అంచెలవారీగా బస్సు మార్గాల జాతీయం : సిటీ సర్వీసుల స్వాధీనంపై ఆలోచన

కర్నూలు, మార్చి 28 : రాష్ట్రంలో బస్సు మార్గాలన్నీ అంచెల వారీగా జాతీయం చేయబడగలవని, ముఖ్యమంత్రి పట్టణాలలో సిటీ బస్సు సర్వీసులను కూడా ప్రభుత్వమే నిర్వహించే విషయం ఆలోచనలో కలదని రవాణా మంత్రి శ్రీ ఎ. జంగారెడ్డి 26 తేదీన ఇక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో చెప్పడించారు. అనంతపురం జిల్లాలో బస్సు మార్గాల జాతీయం పరీక్షగా చేసుకుని ప్రభుత్వ నిర్ణయమే అమలు చేస్తామని చెప్పారు. కొత్త జిల్లాల వారిని డ్రైవర్లు, కండక్టర్లుగా నియమిస్తామన్న విషయం నిరాధారమని చెప్పుతూ, అనంతపురం జిల్లాలో ప్రయోగాత్మక బస్సుల సర్వీసులో పనిచేస్తున్న సిబ్బంది అందరినీ ప్రభుత్వ బస్సు సర్వీసులోకి తీసుకోగలమని హామీ నిచ్చారు. ప్రస్తుతానికి బస్సులు నడపడానికి కొందరి వియోగం [illegible] మంజూరు ఏర్పాటుచేయని [illegible] విషయం చేసారు. ప్రాంతీయ వ్యత్యాసాలు పెరగడం తగదు ఎప్పటికీ సమానంగా ఉండాలని చెప్పారు.

ఆచరణలో సాధ్యంగాని, అశాస్త్రీయమైన మార్గాలలో మాత్రమే ప్రయోగాలు అవసరాలు రేటర్లకు బస్సులు నడిపే అవకాశం కల్పిస్తామని, ఎట్టి పరిస్థితులలోను ఆర్. టి. సి. కి నష్టం వాటిల్లే విధంగా ప్రయోగాలు అవసరాలను అనుమతించబోమని శ్రీ జంగారెడ్డి హామీ నిచ్చారు. 5 వేలు మించి 10 వేలు జనాభా గల అన్ని గ్రామాలను దగ్గరలో వున్న పట్టణానికి కొత్త బస్సు మార్గంతో కలపడం జరుగుతుందని ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వడం తమ లక్ష్యమన్నారు.

కొత్త బస్సు మార్గాల స్వాధీనంపై కలెక్టర్లకు ప్రశ్నావళి పంపామని, అయితే [illegible] రవాణాశాఖ పరిధి [illegible] తెలుపుతారని, నిర్ణయాలు అందగానే తగు చర్యలు గైకొనగలమని అన్నారు. కొత్త బస్సు సర్వీసుల ఏర్పాటు విషయంలో అభార్జనే దృష్టిలో పెట్టుకోకుండా ప్రజలకు సేవలు విషయం గుర్తుకు తెచ్చుకుంటామని వివరించారు. కర్నూలు నగర అన్ని పట్టణాలలోను బస్సు డిపో నమూదాయాల నిర్మాణం త్వరలో జరుగగలదని ప్రకటించారు.

ఆత్మకూరు సమితి మాజీ అధ్యక్షులు శ్రీ జి. నాగలక్ష్మీరెడ్డి, భూమి తనిఖీ వ్యాంకు మాజీ అధ్యక్షులు శ్రీ గిద్దారెడ్డి ఒక మహజరు సమర్పిస్తూ, హైదరాబాదు—కర్నూలు మధ్య సూపర్ డీలక్సు బస్సులు నడపాలని కోరారు. కర్నూలు — విజయవాడ మధ్య కూడా సూపర్ డీలక్సులనే నడపాలని సూచించారు. (శ్ర. పి.)

కృష్ణాజిల్లాలో పలువురు కాంగ్రెస్ నాయకులు ఇందిరా కాంగ్రెస్‌లో చేరే సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మార్చి 28 : కృష్ణాజిల్లా పీసీసీ కాంగ్రెసు ప్రముఖులు కొందరు ఇందిరా కాంగ్రెసులో చేరేందుకు సన్నద్ధమవుతున్నట్లు నిన్నటి కడ జరుపబడింది.

విజయవాడ, గుడివాడ, నందిగామ, కలిపూడి, మాజీమంత్రి, గన్నవరం, కైకలూరు తాలూకాలకు చెందిన కాంగ్రెసు వాదులు నేటి సాయంత్రం ఇక్కడ సమావేశాలు సుదీర్ఘంగా మంతనాలు జరిపారు.

ఇటీవలి శాసనసభ ఎన్నికల ఫలితాలు తెలుపడిన అనంతరం కాంగ్రెసు నాయకులు సమావేశాలను ఏర్పాటు చేసి పార్టీ భవిష్యత్తును గురించి నిర్ణయాలు తీసుకొనవలసి వచ్చిందని, జనతాపాలన పోయింది. ప్రభుత్వం ఏర్పరచి తర్వాత పార్టీ ఏర్పాటు చేసుకున్నారని ఆయన తరువాత పార్టీ ఏర్పాటు చేసుకున్నారని ఆయన తరువాత చెప్పారు. నిజం గ్రామాల కరువులో జనతాపార్టీ ఎమ్. ఎల్. ఎ. లు. ఇతర ప్రజాప్రతినిధులు అపార్టీ పార్టీకలు పాలనలో అధికారం పీఠంలో ఉన్నారనీ, పాలించిన పార్టీ దేశానికి సేవలు చేయలేదని శ్రీ చవాన్ అభిప్రాయపడ్డారు.

ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల ఫలితం వల్ల నిరుత్సాహపడవద్దని, పార్టీ, దేశం అభివృద్ధికి కార్యకర్తలు దీక్ష వహించి పని చేయాలని ఆయన కోరారు.

జనతాపార్టీ గురించి ప్రస్తావించి ఆపార్టీకి ఒక విధానం గాని, కార్యక్రమం గాని ఉన్నట్టు కన్పించలేదని శ్రీ చవాన్ విమర్శించారు. నిర్బంధ నిధి ధనాలు లేక పార్టీ దేశాన్ని సమర్థవంతంగా పరిపాలించలేదు అయినా అన్నారు.

అనంతరం శ్రీ చవాన్ గిడంగూర్ సేవ చేయడం సంతోషం కాంగ్రెసు అధికారంలోకి వచ్చిందని, జనతాపాలన పోయింది. ప్రభుత్వం ఏర్పరచి తర్వాత పార్టీ ఏర్పాటు చేసుకున్నారని ఆయన తరువాత చెప్పారు. నిజం గ్రామాల కరువులో జనతాపార్టీ ఎమ్. ఎల్. ఎ. లు. ఇతర ప్రజాప్రతినిధులు అపార్టీ పార్టీకలు పాలనలో అధికారం పీఠంలో ఉన్నారనీ, పాలించిన పార్టీ దేశానికి సేవలు చేయలేదని శ్రీ చవాన్ అభిప్రాయపడ్డారు.

గృహ నిర్మాణ సంఘం

మదనపల్లి, మార్చి 28 : మదనపల్లి సహకార గృహ నిర్మాణసంఘం కార్య నిర్వాహక సభ్యులుగా క్రింద వారు ఎన్నికయ్యారు.

అధ్యక్షుడు—శ్రీ ఎల్. శివానంద, ఉపాధ్యక్షుడు—శ్రీ ఎం. రుద్రోత్తం, కార్యదర్శి—శ్రీ కె. రామమోహన్, డైరక్టర్లు శ్రీయుతులు టి. గుండు రావు, పి. వాగప్ప, ఎస్. జి. కృష్ణమూర్తి.

బ్రూ-కమ్మని రుచికి, సువాసనకి మొదటి రకము

దాని వెల ఎంతో ఆకర్షణీయమైనది

మంచి కాఫీ అభిమానులందరికి :
బ్రూ ప్రత్యేక రుచి దేశ మంతటా కాఫీ అభిమానుల మెప్పును పొందింది.
అందువలన ఇన్‌స్టెంట్‌లో మేటిగా ఉన్నది.
బ్రూ రుచి మీద అభిమానం రోజు రోజుకూ పెరుగుతోంది.
మంచి చిక్కని బ్రూ ఎప్పుడూ అసమాన తృప్తి నిస్తుంది. మెచ్చిన రుచి, చిక్కదనం ఈ రోజే వాడి చూడండి.

భారత దేశంలో అత్యధికంగా అమ్ముడయే ఇన్‌స్టెంట్

గంటల పంచాంగం

1978 మార్చి 29 బుధవారం శ్రీ విశ్వావసు నామ సం. ఫాల్గుణ బహుళ పంచమి వ. 2—13 అనురాధ సా.5—28, వర్జ్యం రా. 10—44 నుం 12—14 కు.

1978 మార్చి 30 గురువారం బహుళ షష్ఠి వ. 12—02, జ్యేష్ఠ సా. 4—01, వర్జ్యం రా. 11—31 నుం 1—01 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవని యొనరించిన
సరవర యుపకారమతన సంపదలనకిం ద
సరళులకు నవి సేయకునవికి
పరరాయణులు పరమ ధర్మపథములకెల్లన్

(సుభాషిత రత్నావళి)

క్రీసింగత నామ సం. ఫాల్గుణ బహుళ పంచమి
బుధ వారం

భారత్-భూటాన్ సంబంధాలు

భూటాన్ రాజు జిగ్మే సింగే వాంగ్ చుక్ నాలుగురోజుల పర్యటన నిమిత్తం మొన్న న్యూఢిల్లీ విచ్చేశారు. ఉభయ దేశాల సంబంధాలను గురించి చర్చలు జరిపి పరస్పర స్నేహసహకారాలను మరింత అభివృద్ధి చేసుకోవాలన్నదే ఈయనరాక ఉద్దేశమని నట్లు చెప్పబడుతున్నది. భారత భూటాన్ మధ్య 1949 నాటి మైత్రి ఒప్పందం ప్రకారం ఏర్పాటైన సంబంధాలు ఇప్పటికి సక్రమంగా కొనసాగుతున్నట్లు కనిపిస్తోంది. భూటాన్‌ను స్వతంత్ర దేశంగా భారత్ గుర్తించడమే గాక అంతర్జాతీయ సంబంధాలలో, స్వతంత్ర ప్రతిపత్తితో వ్యవహరించవలిగేట్లు తగిన సలహా సహాయాలను భారత్ సమకూర్చుతూనే ఉంది. ఐక్య రాజ్య సమితి పరిధిలో భూటాన్ సభ్యత్వం పొందగలిగింది అంటే అందుకు కారణం. అలాగే ఆర్థికంగా కూడా భూటాన్ అభివృద్ధికి భారత్ ఎంతో సహాయపడింది. భూటాన్ మొదటి రెండు సంవత్సర ప్రణాళికల పెట్టుబడి పూర్తిగా భారతదేశమే సమకూర్చి పెట్టింది. దీరిమిలా మూడవ ప్రణాళికకు 45 కోట్ల సహాయంగా ఇస్తోంది. ప్రస్తుతం అమలు జరుగుతున్న 4వ పంచవర్ష ప్రణాళిక మొత్తం పెట్టుబడి 77 కోట్లలో 70.29 కోట్లు ఇవ్వడానికి భారత్ సిద్ధపడింది. ఇది గాక భూతాపజనిత విద్యుత్ పథకం, ఇతర మన్నుల ఏమిటి ఉత్పత్తి కేంద్రం, పప్పు కర్మాగారం మొదలైనవి నిర్మించి పెట్టడానికి అవసరాలు కుదుర్చుకొనడం జరిగింది. ఇలా అనేక ప్రాజెక్టుల సర్వేనివేదికలలో కూడా తోడ్పడుతూ ఉంది.

భూటాన్ విషయంలో భారత్ సహాయ సహకారాలు ఇంత ప్రణాళికబద్ధంగా ఉన్నప్పటికీ 1949 నాటి ఒప్పందం గురించి ముఖ్యంగా విదేశాంగ వ్యవహారాలలో భారత్ సలహా, మార్గదర్శకత్వం స్వీకరించాలనే అంశాలపై అడపాదడపా నిరసతోకొంత అపార్థాన్ని వ్యక్తం చేయడం పరిపాటి అయింది. భారత్ సలహాతో నిమిత్తం లేకుండా ఇతర దేశాలతో మరింత దగ్గరగా సంబంధాలు నెరపాలని భూటాన్ కోరికఅయి ఉండవచ్చు. అలాగే ఆర్థికరంగంలో కూడా విదేశాల సహాయం అందేట్లుగా, భారత్ ప్రధాన భాగస్వామిగా ఒక సహాయక బృందాన్ని నెలకొల్పాలని కొన్ని పాశ్చాత్య రాజ్యాలు సూచించినట్లు కొన్ని వార్తలవల్ల తెలుస్తున్నది. ఆర్థిక సహాయం పేరుతో ఇతర దేశాల రాజకీయ ప్రాబల్యాన్ని తమ దేశానికి దిగుమతిచేసే, ఈ రకమైన సూచనపట్ల భూటాన్ వైఖరి ఏమిటో తెలియదు.

మిగతా దేశాల మాదిరిగా కాకుండా భారత్ భూటాన్‌ల సంబంధాలకు ఒక ప్రత్యేకత ఉన్నది. భూటాన్ భారత్ సరిహద్దున ఉన్న చిన్న దేశమేగాక, ప్రాదేశిక భద్రతకు, ఆర్థికాభివృద్ధికి నిక్కుచేసగా భారత్‌పై ఆధారపడి ఉన్న దేశం. అంతేగాక పర్వతాల మధ్య ఉంది. భారత్ ద్వారాతప్ప ఇతర దేశాలకు విటుపోవాలన్నా దారి తెన్నూ లేని దేశం కూడా. ఇంతకు పూర్వం భూటాన్ రాజుగా ఉన్న జిగ్మే డోర్జీ ఇది గ్రహించే భారత దేశంతో స్నేహాన్ని పెంపొందించుకోడానికి వీలైనంతగానో కృషి చేశారు. భారతదేశం కూడా రాజకీయంగా, ఆర్థికంగా కూడా తోడ్పడింది. ఇప్పటిభూటాన్‌రాజు జిగ్మే వాంగ్ చుక్ కూడా తన తండ్రివలె భారత్‌తో స్నేహ సంబంధాలను పటిష్టం చేసుకోవాలనే కాంక్షిస్తున్నట్లు కనిపిస్తుంది. గతం నిక్కువగా భారత్ తోడ్పాటే ఏడాది ఏప్రిల్‌లో అయన భారతదేశం వచ్చి చర్చలు జరిపినప్పుడు, ఆతర్వాత సవరంబరులో భారత విదేశాంగ మంత్రి ఆ దేశం సందర్శించినపుడు, ఉభయదేశాల మధ్య ఏమైనా సందేహాలు ఉంటే చాలమటుకు తొలగి ఉండవచ్చు. కాగా ఇప్పుడు భూటాన్ రాజు కొన పాడిస్తున్న ప్రచర్చలు లీలు వంటి యలగా ఇబ్బంది లేకుండా ఫలప్రదమై ఇబ్బంది లేకుండా ఈ రెండు దేశాల మధ్య స్నేహ సంబంధాలు మరింతగా దృఢతరం కాగలవని అనుకోవడంలో తప్పులేదు.

శారదా శిల్ప కళాశాల

అళ్ళగడ్డ : మార్చి 28 :

అళ్ళగడ్డలో 27 ఏళ్ళక్రితం శిల్ప కళా కోవిద శ్రీ డి. బాల వీరాచార్యులు స్థాపించిన శ్రీ శారదా శిల్ప కళాశాల ప్రభుత్వ యాజమాన్యంలోకి వచ్చింది. ఈ సందర్భంగా ఏర్పాటయిన సభకు భారత హస్త కళాబోర్డు అధికారి శ్రీ వి. వి. ఎస్. మూర్తి నారాయణ అధ్యక్షత వహించారు. ప్రభుత్వ శిల్ప కళాశాలకు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి సైద్యాధికారి శ్రీ కె. తిరుపతిరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

———:o:———

ఆదోని ప్రాంతంలో స్టేట్ బాంక్ బ్రాంచులు

ఆదోని, మార్చి 28 :

కుటీర పరిశ్రమలకు, స్వయం ఉపాధి కల్పనకు, చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు ఆదోనిలోని స్టేటు బాంకు తోడ్పడుతుంది. 31 లక్షల రుణాలను పంపిణీ చేసినట్లు బాంకు వర్షోత్సవ సందర్భంగా బ్రాంచి మేనేజర్ శ్రీ పై. నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిన్న తరహా వస్తు ప్రదర్శనశాలకు హైదరాబాదు సర్కిల్ స్టేట బాంకు చీఫ్ జనరల్ శ్రీ ఎస్. కె. వాథల్ ప్రారంభోత్సవం చేశారు.

కాలిఫ్లేవిని

భారతదేశానికి బ్రహ్మానంద వేతన-వస్తు-ఆర్థికవృద్ధి సమూనా

సమకాలీన సమాజం అభివృద్ధిలో నిరంతరం పరివర్తనం చెందుతూఉంటాయి. వాటిని వర్గీకరించి పేళ్ళ అవసరాలు సదా మారుతూ ఉంటాయి. అది కాలివృద్ధి ప్రక్రియలు ద్వారా ఆ అవసరాలు అందించబడుతూ ఉంటాయి. అందువల్ల ఆర్థికాభివృద్ధి ప్రక్రియ సమకాలీన సమాజంలో అత్యావశ్యక దృగ్గోచరంగా లేక శాశ్వత మైన ధారావాహిక ప్రక్రియగా కొనసాగుతుంది. అభివృద్ధి చెందిన దేశాలు ఆర్థిక పరిణతి సాధించాయి. చాటుతున్నవి. పర్యవసాన దేశాలకే ధారావాహిక ప్రక్రియ మరింత అవసరము. అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక శాస్త్ర వేత్తలు తమ దేశాల ఆర్థికాభివృద్ధికి ఆర్థిక వృద్ధి సమూనా లభించి ఏర్పాటు చేశారు.

అమెరికాలోను, ఇంగ్లండులోను, ఇతర యూరోపియన్ దేశాల్లోను నిష్ణాత విద్యా బయాల్లోను బోధించే ఆర్థిశాస్త్రములో భాగంగా ఈ వృద్ధి సమూనాలను విస్తారంగా కన్పించడమే గాక, అల్పాభివృద్ధి దేశాలకి వి గ్రంథాల ద్వారా దిగుమతి అయినవి. ఇవి పరమాన దేశాల ఆర్థికాభివృద్ధికి దోహదం చేయుగలవని కొందరు, కాదనివారికొందరు వాదిస్తున్నారు. భారతీయ పంచవర్ష ప్రణాళికల్లో మొదటిది హరోడ్— దామర్ సమూనా మీద, రెండవది మహాలనోబిస్ సమూనా మీద, మూడవది 'రెడ్డనో' సమూనా మీద ఆధారపడ రచించబడినవి. భారతదేశంలో ఉన్న పరిస్థితులు సమన్వయించి మనం దేశీయ వృద్ధి సమూనాలు నిర్మాణం చేసుకోవాలని భారతీయ ఆర్థిశాస్త్ర వేత్తల్లో కొందరు ప్రముఖులంటున్నారు. నిన్న మొన్న మన ప్రియతమ మహా నాయకుడు చరణ్ సింగ్ తెలుపరించిన ఆర్థికాభివృద్ధి భావాలు పంజాబించిన గ్రంథంలో గాంధీయ వృద్ధి సమూనా ఉన్నదన్నారు.

ప్రముఖ భారతీయ ఆర్థిక శాస్త్రవేత్తల్లో ఒకరైన బొంబాయి విశ్వవిద్యాలయ ఆర్థిక శాస్త్రాచార్యుడు డాక్టర్ బ్రహ్మానంద తిరుపతి (శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో యూనివర్సిటీ గ్రాంటు కమిషన్ తరపున జాతీయ ఉపన్యాసాలిస్తూ— విదేశీ ఆర్థిక వృద్ధి సమూనాలను తిరస్కరించి సమూతన మైన వేతన వస్తు వృద్ధి సమూనాను ప్రతిపాదిస్తూ ఈ క్రింది విషయాలు వెలువరించారు.

(1) మన అనుభవాన్ని బట్టి చూస్తే పాశ్చాత్య ఆర్థ సిద్ధాంతంలో కన్పించే మూల వృద్ధి సిద్ధాంతాలు భారత దేశ పరిస్థితులకు అనువర్తింపు కాగలవా? (2) ఇండియా వంటి దేశాల ఆర్థిక సమన్వయదృష్టితో చూస్తే పాశ్చాత్య వృద్ధి సిద్ధాంతాలు వాటికేని సమూనాలు తగనివిగా కన్పిస్తున్నాయి కదా? (3) భారతదేశానికి సరిపోయే సూతన ఆర్థిక వృద్ధి సమూనా స్వరూప స్వభావ పెట్టాలి. (4) ఆర్థిక స్వాస్థ్యవేత్తల ఆలోచనలు భారతీయుల కెంతగా లభించినవి? లభించలేదు?

భారత దేశంలో వాస్తవిక జాతీయ ఆదాయాన్ని వాస్తవ సమాధాన వస్తువుల సరఫరా, వేతనవస్తువుల సరఫరా నిరాటంకం చెస్తున్నవే గాని కీన్సు చెప్పినట్లు పెట్టుబడి డిమాండ్ గాని, ఫ్రీడ్‌మన్ చెప్పినట్లు ద్రవ్యరాశిగాని కాదు. ధరలస్థాయిని ఉత్పత్తి, ద్రవ్యరాశి కలిసి నిర్ణయిస్తున్నవే గాని ద్రవ్య వేతన రేట్లు కావు. స్వల్ప కాలిక వ్యవధిలో ద్రవ్య మొక్కటే ధరల స్థాయిని నిర్ధారించగా వస్తువుల వెరశి సరఫరాకు, మార్కెట్‌కు చెరదానికి మధ్య అంతరాయం ఏర్పడుతోంది. వస్తువుల్ని దాచడం వల్ల, ధారణకు నుండి బయటకు తిరుగుడం వల్ల ఈ లేడా ఏర్పడుతోంది.

జనాభా వృద్ధి స్వయం నిరాకరణం కాదు. మూలధన చెప్పినట్లు అపార సరఫరా వల్ల నిరాటంక మవుతోంది. లభ్యత రేటు, వేతనాలకు వెళ్లే భాగం వల్ల, ప్రభుత్వ ఖర్చుల వల్ల విలోపంగా (తక్కువగా) ప్రభావితం కాగా, క్షీణ ప్రతిఫలాలకు గురి అవుతున్న ఉత్పత్తి కార్యాలవల్ల అది ప్రత్యక్షంగా ప్రభావిత మవుతోంది. ప్రతి ఫలం గుణకానికి మూల ధన వస్తువులకు విలోమ సంబంధం ఏర్పడింది. వేతనాలు ఉత్పాదకతా శక్తి కనుగుణ్యంగా లేవు. దీర్ఘకాలిక వ్యవధిలో ద్రవ్యనిధుల్ని ఎమాండు యొక్క వ్యాకోచమను ఒకటి (వ్ర)గా ఉన్నది. స్వల్పకాలిక వ్యవధిలో ధరలు స్థిమితంగా లేవు. జోద్యోగితకు వేతన వస్తువులకు ప్రత్యక్ష సంబంధం కన్పిస్తుండగా, జోద్యోగిత కు వాస్తవ వేతన రేటుకు అప్రత్యక్ష సంబంధం కన్పిస్తోంది. ఈ పరిస్థితులన్ని చూస్తే పాశ్చాత్య ఆర్థిక వృద్ధి సమూనాలు భారతీయ పరిస్థితులకు సంగతం కావని, అందువల్ల భారత దేసానికి సమూతన వృద్ధి సిద్ధాంతం అవసరమని తేలుతోంది.

మిగులుకు సంబంధించిన అభివృద్ధి యూనను ప్రతిపదిక వస్తువులకు, ఆప్రధాన్య వస్తువులకు (ప్రతిపదిక వస్తువులు కానివి) మధ్య నున్న జేదాన్ని సాంకేతిక సంపూర్ణోద్యోగి తావకాసాల అంచనవతము గణనలోకి తీసుకోక పోవడము సమకాలీన వృద్ధి సిద్ధాంతంలోని ప్రధాన బలహీనతగా కన్పిస్తోంది. ఉత్పత్తి సంయోజనాన్ని మూలధనం సంయోజనం నిరాకరిస్తోంది. సంపత్తరానికి కావలసిన అవసరాలన్నింటని తిర్చడానికి పూర్తోద్యోగితకు కావలసిన అహారాన్ని ఎంతటిని ఏర్పరచడానికి అనుగుణ్యంగా సరఫరాలను అందించడానికి వేతన వస్తువుల శక్తి చాలక పోయినట్లయితే (ఎ) ప్రతిఫలిక మూలధనాన్ని వేతన వస్తువుల శక్తిని పెంచడానికి అనుగుణ్యంగా పునర్నిర్మాణం చెయ్యడం ద్వారాను (బి) మిగులు ఉత్పత్తిని స్థిరానుపాత మాత్రానికి లోబడి ఏర్పడేట్లు చెయడం ద్వారాను (సి) మిగులు రేటు మీరకు పెరుగులను పెంచడం ద్వారాను (డి) పెరుగు నిష్పత్తి మీరకు ప్రతిపదిక పెరుగులను పెంచడం ద్వారాను (ఇ) నిష్క్రియమైన వనరులను ఉత్పత్తి ద్వారా స్థిర జనాభా పరిమాణాన్ని ఏర్పరచడం ద్వారాను వనరులను పరిష్కరించాలి. వేతన క్రమాలను గత శ్రేణి ప్రభుత్వ ఖర్చులను, వేతనాలను ఆర్జించే వారి అధిక వినియోగాన్ని, భూస్వాములు, పెట్టుబడి దారులు, స్వయం ఉపాధిలో నున్నవారు చేసే అధిక వినియోగాన్ని తగ్గించడానికి, భారీ పరిశ్రమలను బలపర్చే భారీ పరిశ్రమల్లో ఉపయోగించే వనరులను తగ్గించడానికి, వృద్ధి పోడాన్ని ఆపడానికి చర్యలను అమలు జరపాలి. తత్వారా భారత దేశం వంటి వెనుకబడిన దేశంలో ఆర్థిక వృద్ధిని సాధించాలని ప్రొఫెసర్ బ్రహ్మానంద సూతనంగా వేతన వస్తు ఆర్థిక వృద్ధి సమూనాను ప్రతిపాదించారు.

—డా. బి. ఆర్. కె. రావు.

డాక్టరుకబుర్లు

రోగాలు ఎలా ఏర్పడతాయి?

రోగం అనేది ఏదో ఒక కారణం లేకుండా రాదుగా!

ఈ కారణాలేవి చాలా ఉన్నాయి.

అపాయాలు

(1) అపాయాలు : (యాక్సిడెంట్స్) వల్ల ఏర్పడే రోగాలను గురించి చాలమందికి తెలిసే ఉంటుంది.

భౌతికపదార్థాలు

(2) భౌతిక పదార్థాలవల్ల ఏర్పడే రోగాలను స్థానచెప్పిన యాక్సిడెంట్ల జాబితాలో చెర్చవచ్చును.

కెమికల్స్

(3) రసాయనిక ద్రవ్యాల ద్వారా చాల రోగాలు వస్తాయి. కొన్ని విష ద్రవ్యాలు, మందులు మొదలయినవి ఈ తెగలోకివస్తాయి. పాయిజన్ అని చెప్పబడే మందులు, ద్రవ్యాలు ఈ విధంగా రోగకారణాలవుతాయి.

పుట్టుకతోనే ఏర్పడే రోగాలు

మన జీవకణాలలో (సెల్స్) న్యూక్లియస్ అనే ముఖ్య అణువు ఉంటుంది. ఆ అణువులో "క్రోమోసోమ్సు" అనే కరణాలు ఇంకా ఉన్నాయి.

ఈ క్రోమోసోమ్సు అనే వాటిని ఎలక్ట్రాన్ మైక్రోస్కోప్— అంటే అతి సూక్ష్మవస్తువులను ఎన్నో రెట్లు హెచ్చుగా చూపించగలిగే మైక్రోసాప్‌లో పరీక్షిస్తే వాటిలో "జీన్స్" అనబడే పరమాణువులు ఉంటాయని తెలుస్తుంది. ఈజీన్స్‌ని ఇంకా నిశితంగా పరిశీలిస్తే అవి అల్ప శక్తి గల అనే రెండు అమైనో యాసిడ్‌ల "గొలుసు"లు (చైన్స్) సమ్మిళితం అని తెలుస్తుంది. ఈ చైన్స్‌లోని అమైనో యాసిడ్‌లు వరుసకి 21 వంతున ఒక నిర్ణీత క్రమంలో అమరి ఉంటాయి.

ఈ అమరికలో ఎలాంటి తేడా వచ్చినా అంటే ఉదాహరణకు ఒకటవ సానంలో ఉండాల్సిన అమైనోయాసిడ్ మూడవ సానంలో ఉంటే ఏదో ఒక లోపం ఏర్పడుతుండన్న మాట. ఈ జీన్‌లు మనిషిలోపలి అవయవాల నిర్మాణాన్ని, శరీరంలోని వివిధ అంగాల పనితనాన్ని నిర్ణయించేవిగా ఉండటం గమనించదగిన విశేషం.

శిశువు తల్లి గర్భంలో ఉండగానే ఈ జీన్స్ లోని అమైనోయాసిడ్ క్రమం కూడా నిర్ణయింపబడుతుంది. ఈ క్రమంలో ఏ పొరపాటు వచ్చినా పుట్టుకతోనే కొన్ని అంగలోపాలు, మరికొన్ని ఇతర రోగాలూ ఏర్పడే అవకాశం ఉన్నది.

సూక్ష్మక్రిములవల్ల ఏర్పడే రోగాలు

(5) సూక్ష్మక్రిములవల్ల ఏర్పడే రోగాలు దాదాపు 40 శాతం రోగాలకి కారణం అవుతాయి. ఈ సూక్ష్మక్రిములు మైక్రోసాప్ ద్వారా కొన్ని ప్రత్యేక స్టైనింగ్ పద్ధతులను వాడితేగాని కనబడవు. ఈ సూక్ష్మక్రిములు అమీబా, బాక్టీరియా, మోల్డ్స్, స్పైరోకీట్స్, ఫంగస్, వైరస్‌లు అనే తెగలకు చెందినవి అవుతాయి.

వీటన్నిటలోకి వైరస్‌లనబడేవి అతిసూక్ష్మక్రిములు. వీటిని చూడాలంటే ఎలక్ట్రాన్ మైక్రోస్కోప్‌లను వాడితేగాని వీలుపడదు.

మిగతా వాటిని గురించి వచ్చే వ్యాసంలో పరిశీలిద్దాం !

—డాక్టర్ కె. వెంకటేశ్వరరావు.

దక్షిణ కొరియన్ పార్లమెంటు స్పీకర్ శ్రీ లీ క్వాన్‌యంగ్‌కు ఢిల్లీ విమానాశ్రయంలో స్వాగతం చెబుతున్న లోక్‌సభ సభాపతి శ్రీ హెగ్డే.

లేఖలు

మంత్రాడ-మేడూరు రోడ్డు దుస్థితి

ఆర్యా! కృష్ణాజిల్లాలోని మంత్రాడ నుండి మేడూరు రోడ్డు చాల అధ్వాన్న స్థితిలో వుండ రోడ్డు ప్రయాణికులకు చాల ఇబ్బందిగా వున్నది ఈ రోడ్డును గురించి చాలసార్లు చాల మంది ఎన్ని విజ్ఞప్తులు నాసినప్పటికీ ఈ రోడ్డును బాగుచేయుటలేదు దగ్గర్లో వున్నూరు పంచదార ఫాక్టరీ మూలంగా ఈ రోడ్డుకు రద్దీ ఎక్కువ గతుకుల రోడ్డులో అనేక మంది నానా బాధలు పడుతూ, బండ్లు విరిగిపోయి చాల నష్టపడుచున్నారు ఈ రోడ్డుకు చాల రద్దీ ఎక్కువ కాన ప్రభుత్వం వారు ఎక్కువ బాగుచేయుటకు ప్రజలకు సేలు చేయువలసినదిగా కోరుచున్నాను

పులి రంగారావు, మం రోడ, కృ జి

హరిజనులకోసం కృషి

ఆర్యా, 10.3.78 పత్రికలో 'క్షమాపణ చెప్పుకొనటం.. అన్న శీర్షికతో బ్రాహ్మణ గూడెం నుండి శ్రీ జ. వి. రత్నేశ్వరరావు గారు వ్రాసిన లేఖను చూస్తూగా చదివితిని.

హరిజనులు, స్వాతంత్ర్యానికి పూర్వం హీనాతిహీనమైన ఏ తిలో నుండ నానికి కారణం. ఆ నాట బ్రాహ్మణులు లేదా అగ్ర వర్గాల వారు కొంత వరకు కారణము కావచ్చునేమోకాని, సంఖ్యాంగా దీనికి కారణం అప్పటి విదేశీ పాలకుల రాజనీతి అని చరిత్ర తెలిసిన వాడెవడైనా అంగీకరిస్తారు.

'హరిజనుల అనుంగు నాయకుడు డాక్టరు అంబేద్కర్ చలువ వల్ల ప్రతి హరిజనుడు చైతన్య వంతుడై, నేనూ మీలాంటి మనిషినే అంటూ బాహాటాలు సంఘంలో తలెత్తుకు తిరుగుతున్నాడు అని లేఖకుడు ఉల్లేఖించి ని బట్టి యించుమించు గత శతబ్దమునుగా భరత దేశంలో కొనసాగిన సామాజిక రాజకీయ మహాద్యమాల గూర్చి సరియైన అవగాహన లేకనే లేఖకునికి వుండో లేక వారు కావాలని వివరాలను విస్మరిస్తున్నారో?

నాట హరిజనుల దుస్థితికి కారణాలు సరిసి, నీతి బాహ్యములయిన నాటిసామాజిక దురాచారముల రూపుమాపుటకుగాను, వారిని భగవంతుని మనుష్యులుగా అభివర్ణించి, సంఘ సేవా పరాయణులయిన వారితో దేశమంత హరిజన సేవా సంఘాల నిర్మాణమొనరించి, వాట ద్వారానే కాక, హరిజన్ పేరుతో ఆంగ్లపత్రిక, ఇంకా ఎన్నెన్ని భారతీయ భాషలో పత్రికను నిరంతరాయంగా నడుపుట ద్వారానే గాక, స్వాతంత్ర్య సమరపోరాటానికి సాధించబడిన వాట జాతీయ మహాసంస్థ కాంగ్రెసు ద్వారా ఆహారాలు కృషి చేసి, హరిజనులలో అనేకులను నాయకులుగా రూపొందించిన మనత, గౌరవము, అవున్నత్యము, అవుదార్యము ఎవరివో కూడ చెప్పనక్కరలేకుండ పోస్తే, సత్యాన్ని వక్రీకరించి అట్టి లేఖకునికి వంకరిని విపరీంచే వైఖరి పక్కన ఎలా వుంటుంది? హరిజనాసి సంఘటన ఎవరి ప్రోత్సాహంతోను కొంటెతనానికో లేక కల్లోలం సృష్టించాలన్న విపరీతోపో జరిగితే దాన్ని ఖండ్ర నమస్యగా గోరంతను కొండంతగా సృష్టించబూనటం న్యాయం కాదు. ఇలా ఖండనలకు దిగటం హరిజనుల పట్ల గల అభిమానానికి లాంఛనాలు. హరిజనోద్ధరణకు పట్ల గల యోగ్యతకు వేసాలను మాత్రమే ఎల్లడిస్తాయి.

ఈ హరిజనాసి సంఘటన శ్రీ జగజీవన రామ గారి అవున్నత్యాన్ని ఏ విధంగాను కించపరచదు. పైగా ఆ చేసిన వారి, అందుకు ప్రేరేపించిన వారినైత్యాన్ని చాటుతుంది. ఇంతకు ముందు యీ విషయం పై లేఖలు వ్రాసిన వారిని యీ లేఖకుడు పుండలించబూనటం ఉచితంగా లేదు. ఏక దేయినా ఏదైనా పొరబాటు జరిగితే దానికి మూలపురుసి చర్య తీసికొనే విధంగా సంఘ సేవా పరాయణులు ప్రవర్తించాలే కాని నెచ్చ గొట్టే వ్రాతలు వ్రాయటం న్యాయం కాదని నా మనవి.

చింతల లక్ష్మయ్య, రామకృష్ణ, సిమెంటస్, మాచర్ల.

నిరుద్యోగ భృతి

ఆర్యా! అన్ని రిజర్వేషన్లు చాలక నిరుద్యోగ భృతి కూడా బలహీన వర్గాలకు మాత్రమే యివ్వజూపుట యిక ఇతరుల అదోగతి పరిసమాప్తమైనట్లే. పశ్చిమ బెంగాల రాష్ట్రంలో మాదిరిగా ఎంప్లాయిమెంట్ ఆఫీసులో 5 సంవత్సరాల సీనియారిటీ ఉన్న నిరుద్యోగులందరికి నిరుద్యోగ భృతి యివ్వాలి.

కొటరు రామకృష్ణశర్మ, ఆడవుల దీవి, రేపల్లె తాలూకా (గుంటూరు)

మంత్రివర్గంలో చీరాల

ఆర్యా! భారత స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో ప్రముఖులి గాంచిన ప్రదేశము చీరాల—పేరాల, భారత రాజకీయ చరిత్రలో చీరాలకు ప్రత్యేక స్థానము గలదు. అంటే ఇంతవరకు మంత్రి మండలిలో ఈ ప్రదేశము ప్రతినిధ్యానికి నోచుకోలేదు. ఈనాడు శ్రీ వడ్డి నాగేశ్వరరావుకు కాబినెట్ హోదాగల మంత్రి పదవిని ఇవ్వడం చాల సంతోషమైన విషయం.

పరిపాలనాదక్షులు, నవకర్తులు,నవ్వుదయాలు అంటున శ్రీ నాగేశ్వరరావుకు మంత్రి పదవినిచ్చి, మన ప్రాంతానికి సముచితమైన ప్రతినిధ్యాన్నిచినందుకు డాక్టరు చెన్నారెడ్డిగారికి మా కృతజ్ఞత.

దూపాటి రంగరావామనుజాచార్య, ఇతరులు, రైల్వే వారు, కేబిన్ నెంబరు, చీరాల.

ఆంధ్రపైన చిన్నచూపు

ఆర్యా, డాక్టర్ చెన్నారెడ్డిగారి మంత్రివర్గంలో మంత్రుల కిచ్చిన హోదాలను చూస్తుంటే ఆంధ్ర ప్రాంత ప్రజానీకానికి ఆశ్చర్యం, విచారం కలిగిస్తుంది. క్యాబినెట్ హోదాలు పోవు దగ్గరనుంచి రోడ్లు భవనాలశాఖ వరకు అన్నీ తెలంగాణా ప్రాంతమునకు ఇచ్చి ఆంధ్రలో మంత్రులకు సరియైన హోదా నకటి ఇవ్వకుండా డాక్టర్ చెన్నారెడ్డి తమ ప్రాంతము తత్వాన్ని వారికి సరి నిరూపించుకున్నారనటంలో సందేహములేదు. అదియునుగాక కొన్ని జిల్లాలకు అసలు ప్రాతినిధ్యమేలేదు.

కె రామకృష్ణ (రాంబాబు) కవులూరు, విజయవాడ తాలూకా,

ముమ్మిడివరం యాత్ర

ఆర్యా! ముమ్మిడివరం బాలయోగిని చూడడానికి ఎందరో వస్తారు. వారికి అన్ని రకాల సౌకర్యాలూ లోపిస్తున్నాయి ఎండడకుండా నిరర్థకిణ కావాలి మరుగుదొడ్లు కావాలి దర్శనం కోసం క్యూలో ప్రవేశించిన వారిని మంచినీళ్ళ విసర్జనలకి కూడా బయటకి పోనివ్వరు పోనులేవారు, ఈ పద్ధతి బాగాలేదు అంతేకాదు ఇక్కడ ఒక కాలువ ఉంది దానికి సంబంధించిన మరమ్మత్తులు కొన్ని చాల అవసరం

ఆటిపర్తి దామోదరరెడ్డి, రామచంద్రాపురెడ్డిపేట, సూపూరుపేట, నెల్లూరు

'నానా అతను తాగేది ఏమిటి— పైనీవాటరా?'

మన సినిమాలు

కథానాయకుని తెలివి తక్కువ తనం

రు. 10 జవాబుతిపొందిన రచనలో

పాత్ర సన్నివేశాల్లో కథా నాయకుడు మారణాయుధాన్ని పాత్రగతం చేసుకుని పాంతకునిగా ఆలోచించబడతాడు. ఈ యుగములో నింత నిరక్షరాస్యుడైనా ఇంతటి తెలివి తక్కువవాడు ఉండుట అనుమానము.

సై. పాణిరావు, రూమ్ నెం., హైయరుపాలు, గుంటూరు—4

దినఫలం

29-3-78 బుధవారం

శక వం 1900 చైత్ర మాసం 8

మేషం: లభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును, ఆందోళన కలుగుతుంది.

వృషభం: వృత్తిలో ముఖ్యమయిన వ్యక్తులను కలుసుకుంటారు. ప్రయాణాలు బాగుంటాయి.

మిథునం: అనవసరమయిన సందేహాలు కలుగుతాయి. దైవకార్యాలు నెరవేరుతాయి.

కర్కాటకం: మారిన వ్యవహారాలు బాగుంటాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

సింహం : మీ కార్యక్రమాలు అదుపుతప్పుగా ఉంటాయి. బంధుమిత్రులను కలుసుకుంటారు.

కన్య: అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలలో బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు.

తులా: రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ఎక్కువ వ్యవహారాలు లభిస్తాయి.

వృశ్చికం: వృత్తిలో అదాయం పెరుగుతుంది. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు.

ధనుస్సు: శ్రమ కలగుతుంది. ఆరోగ్యం బాగుండదు. వ్యతిరేకమైన వార్తలను వింటారు.

మకరం: సాహసిక వ్యవహారాలు లభిస్తాయి. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి.

కుంభం: అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరుతాయి.

మీనం: వృత్తి వ్యాపారాలు లభదాయకంగా ఉంటాయి. విరోధ కాలక్షేపాలు పెరుగుతాయి.

—కుమార్.

తెన్నేటి సూచన

(1వ పేజీ తరువాయి)

అవడం వల్ల వారు ఈ వాదంలో జయాన్ని కూడా పొందారు. ఆ కారణంచేత అన్ని రాష్ట్రాల్లోను అదే బరవడ అయిపోయింది. ఆ బరవడే స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మనకు సంక్రమించింది. అయి స్వరాజ్యం వచ్చాక సహాయమంత్రులు, ఉపమంత్రుల పదవులు ఉండడం వల్ల పార్లమెంటరీ కార్యదర్శులు వృదన దగ్గిర దగ్గిరగా అంత మరచిపోయారు. అప్పట ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ కూడా ఒకరిద్దరు పార్లమెంటరీ సెక్రటరీలను కేంద్రంలో నేయడం జరిగింది. అయితే ఆ సమయంలో కూడా పార్లమెంటరీ సెక్రటరీ, "ప్రభుత్వ రహస్యాలను వెల్లడించను — అనే ప్రమాణం చేయడం గాని, ప్రభుత్వ పత్రాలను ప్రత్యక్షంగా వారికి ఇవ్వడం గాని జరగలేదు. మంత్రి గారిచ్చిన ఫైళ్ళు చూచే హక్కు ఉండేది. ఆవిధంగానే నేను ప్రకాశంగారు రెండూ మంత్రిగా ఉండగా, రెండ్యాశాఖ పార్లమెంటరీ కార్యదర్శిగాను, ఆయన ముఖ్య మంత్రిగా ఉండగా చీఫ్ పార్లమెంటరీ కార్యదర్శిగాను పనులు జరిపించాను. ప్రకాశంగారు రెవెన్యూమంత్రిగా ఉండగా అంత కార్యక్రమం నా ద్వారా జరిగేవి సంగతి అందరికీ తెలిసినదే. ఆలోజల్లో ఘర్షణ జరిగింది. ప్రశ్నోత్తరాల కాలంలో ప్రకాశంగారు రెవెన్యూమంత్రిగా శాసనసభలు ఉన్నట్లయితే పార్లమెంటరీ కార్యదర్శి విశ్వనాథంగారు

త్వరితంగా భూసంస్కరణల అమలుకు నూతన విధానం: మండలిలో ముఖ్యమంత్రి హామీ

హైదరాబాదు, మార్చి 28: భూసంస్కరణల ఎగ్గొట్టడం వల్ల లభించిన మిగులు భూమి పంపిణీ త్వరితం చేయడానికి నేడు నూతనంగా ప్రభుత్వం ఒక 'భూ పంపిణీ వారోత్సవం' నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి నేడు సాయంత్రం మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

భూ సంస్కరణలపై త్వరితంగా, సమయబద్ధ కార్యక్రమం ద్వారా అమలు చేయడానికి తమ ప్రభుత్వం కృత నిశ్చయమై ఉన్నదని, పూర్వ విధానం జాప్యానికి దారి తీస్తున్నందున, కొత్త విధానం రూపొందించే విషయం పరిశీలిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

దాఖలయిన 4.42 లక్షల భూమి క్లెయిమ్ కేసుల్లో 3.38 లక్షల కేసుల్ని పరిశీలన పూర్తి అయిందని, 3.95 లక్షల ఎకరాల మిగులు భూములో 2.85 లక్షల ఎకరాల భూమి స్వాధీనం తీసుకున్నామని, పంపిణీ కార్యక్రమం సాగుతున్నదని ముఖ్యమంత్రి తెలిపారు.

11.53 లక్షల ఎకరాలకు సంబంధించిన 27,651 లప్పీల్లు హైకోర్టులోకి వెళ్లింగ్‌లో ఉన్నాయని ఇవి త్వరితంగా పరిష్కరించడానికి ప్రయత్నిస్తామని ఆయన వివరించారు. 4 వేల కేసుల ట్రిబ్యునళ్ళ స్థాయిలో ఉన్నాయని, అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి వాటిని త్వరితంగా పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

భూసంస్కరణలకు ఆటంకాలు కల్పించే అధికారులు తీవ్ర చర్యలను ఎదుర్కోవలసి ఉంటుందని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

భూటాన్ రాజుకు ప్రధాని విందు

న్యూఢిల్లీ, మార్చి 28: భూటాన్ రాజు జిగ్మే సింగ్యే వాంగ్‌చుక్ ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నివాసంలో సోమవారం రాత్రి విందు చేశారు.

ఉపరాష్ట్రపతి శ్రీ హిదాయతుల్లా అంతకుముందు భూటాన్ రాజును కలిశారు.

ఆర్థిక మంత్రి శ్రీ వాజపేయి కూడా శ్రీ భూటాన్ రాజును కలసి చాలసేపు ఆర్థికంటపేపు చర్చలు జరిపారు. వారు ఇంతో— భూటాన్, ఆర్థిక సహకారాన్ని గురించి చర్చించారని తెలుస్తున్నది.

మితవాద ఆఫ్రికన్ నాయకుని హత్య

సిండోక్, (నైరుతి ఆఫ్రికా) మార్చి 28: నమీబియా దేశ అధ్యక్షుడుగా ఎన్నికయే అవకాశం ఉన్న మితవాద ఆఫ్రికన్ నాయకుడు శ్రీ క్లెమెంట్ కాపుతోను సహా వారం గురు తెలియని వ్యక్తులు కాల్చి చంపారు (శ్రీ క్లెమెంట్) డెమో క్రాటిక్ టర్న్ హాల్లో అలయన్స్, పార్టీ అధ్యక్షుడు ఈ పార్టీకి చెందిన నాయకుడు హత్య గావింపబడటం గత రెండు వారాల్లో ఇది రెండవ సారి. నమీబియాలో దక్షిణాఫ్రికా స్వేత పౌరులకు స్వాతంత్ర్యం గెరిల్లా పోరాటం నడుపుతున్న స్వాపో, సంస్థ మితవాద అలయన్స్ పార్టీ ప్రభుత్వంతో అంగీకారం కుదుర్చుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నది. ఫిబ్రవరిలో జరిగిన హత్యకు ఈ సంస్థ బాధ్యురాలని ఆరోపించారు.

"సాక్ష్యులను ప్రభావితం చేయడానికి శ్రీ సంజయ్ ప్రయత్నం"

న్యూఢిల్లీ, మార్చి 28: "కిస్సాకుర్సీకా కేసులో సాక్షులను ప్రభావితం చేయడానికి శ్రీ సంజయ్ గాంధీ ప్రయత్నిస్తున్నట్లు కేంద్ర నేర పరిశోధన శాఖ (సి. బి. ఐ.) ప్రతిరోజు సమాచారం అందుతున్నట్లు ఢిల్లీ హైకోర్టుకు ఈ శాఖ న్యాయవాది శ్రీ రామజత మహులని తెలియజేసారు.

శ్రీ సంజయ్ గాంధీకి ఇచ్చిన బెయిలు రద్దు చేయాలని కోరుతూ ఢిల్లీ పరిపాలన శాఖ పెట్టుకున్న దరఖాస్తుపై శ్రీ సంజయ్ గాంధీ న్యాయవాది శ్రీ యస్. ముల్లాపాడే మధ్యలో శ్రీ దీక్షిత సహనిని ఈ విషయం తెలిపారు.

ఆయకట్టు అభివృద్ధిపట్ల నిర్లక్ష్యం: శాసనసభలో శ్రీ లచ్చన్న విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 28: రాష్ట్రంలో ఆయకట్టు అభివృద్ధి కి ప్రభుత్వం ఎట్టి ప్రతిపాదనలు చేయనందుకు ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న నేడు ఉదయం శాసనసభలో విశదంగా విమర్శించారు.

1978—79 సంవత్సర తాత్కాలిక బడ్జెట్‌పై జరిగిన చర్చను శ్రీ లచ్చన్న ముగిస్తూ, కాల్వల త్రవ్వకం గురించి పూర్వ ప్రభుత్వాలు యిచ్చిన హామీలనే ఈ ప్రభుత్వం తిరిగి వల్లిస్తున్నదని అన్నారు.

భూగర్భ జలాలను సద్వినియోగం చేసుకునేందుకు ప్రభుత్వానికి పథకం ఏమీ వున్నట్లు లేదని, ఈ సందర్భంలో తమిళనాడు సాధించిన ప్రగతిని పరిశీలించాలని ఆయన సూచించారు.

రాష్ట్రంలో నీటి పారుదల వ్యూహ రచన లక్షిత భూయిష్టంగా వుందని, లచ్చన్న విమర్శించారు. విద్యుచ్ఛక్తి కొరత ఎక్కువయిందని ఆయన అన్నారు.

ఈ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు యిచ్చిన హామీల ననుసరించి బడ్జెట్ ప్రతిపాదింపబడలేదని శ్రీ లచ్చన్న అన్నారు. తాత్కాలిక బడ్జెట్ పద్దులు మూడు మాసాలకే సమర్పించి వుండవలసిందని ఆయన చెప్పారు.

ప్రగతి అధారంగా ప్రజలు వోట్లు వేయలేదని శ్రీ లచ్చన్న పేర్కొంటూ, కాంగ్రెస్ పాలనలో తాతావంటి పెట్టుబడిదారులు అన్నులు, సంపద పోగేసుకుంటూ పెరిగిపోయిందీ వివరించారు.

గ్రామాల్లో పేద ప్రజలకు ఏవిధంగా ఉపాధి కల్పించాలనే విషయంలో సర్వ జరగలేదని ఆయన అన్నారు. చౌకధరల పనివారికి పనులు లేక వలసపోతున్న దయనీయ స్థితిని ఆయన వివరించారు.

బంజర్లు పంపిణీలో అనేక లోపాలు జరుగుతున్నాయని, ప్రభుత్వ విధానాలు పేదల మధ్య సంఘర్షణలు పెంచుతున్నాయని శ్రీ లచ్చన్న ఆరోపించారు.

బలహీన వర్గాల పరిస్థితిని మెరుగుపరచడం తమని చెప్పే ప్రభుత్వం, అంత పాలపాల విద్యార్థుల సమస్యను పరిష్కరించకపోవడం దని ఆయన విమర్శించారు.

పేదలకోసం 50 వేల గృహాలు నిర్మించి, 20 వేల గృహాలు వారికి స్వాధీన పరచాలని, మిగిలిన గృహాలు అలాట్ వుండారని, అవి దివుళి కోసమా, దేవతల కోసమా అని ఆయన ప్రశ్నించారు.

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో పెడ పరిశ్రమకు ఎక్కువ నిధులు కేటాయించిందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా తాత రాతి పద్దులు 5 నెలలకు ప్రతిపాదించి, కేంద్రం నుండి ఎక్కువ నిధులు తేవడానికయత్నించి వుండవలసిందని శ్రీ లచ్చన్న అన్నారు.

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్పొరేషన్‌లు శాసన సభకు బాధ్యత వహించేట్లు చేయాలని, ఆ సంస్థల్లో ప్రతిపక్షాలకు కూడా ప్రాతినిధ్యం యివ్వాలని ఆయన కోరారు. గ్రామాల పునరుజ్జీవనానికి అధిక ప్రాధాన్యత యివ్వాలని శ్రీ లచ్చన్న విజ్ఞప్తి చేసారు.

వంటనూనెల కొనుగోలులో నూరులక్షల డాలర్లు ఆదా

న్యూఢిల్లీ, మార్చి 28: వంట నూనెలను విదేశాలలో జనవరి, ఫిబ్రవరి మాసాలలో కొనడం ద్వారా ప్రభుత్వ వాణిజ్య సంస్థ 100 లక్షల డాలర్లు పొదుపు చేయ గలిగింది.

గత 30 రోజులలో అంతర్జాతీయంగా వంట నూనెల ధర టన్నుకు 150 డాలర్లు పెరిగిందని ఈ సంస్థ ప్రతినిధి ఒకరు తెలియ జేశారు. సోయాబీన్ నూనె, పామ్ నూనె, పొద్దు తిరుగుడు గింజల నూనె, అంతర్జాతీయ విపణిలో ఇంతకన్నా చాలా తక్కువ ధరకు తమసంస్థ కొన్నదని సదరు ప్రతినిధి చెప్పారు. 1978కి సరి పడేంత సరుకు విదేశాల నుంచి వచ్చి అందని అన్నారు.

దేశ ఉత్పత్తి, గిరాకీకి మధ్య ఉన్నతేడాకు సరిపడేంత సరుకును 300 కోట్ల పెట్టి కొనగలమని ఏ ఈ దిగుమతులు 10 లక్షల టన్నులుగా ఉండ గలవని వివరించారు. ప్రస్తుతం నెలకు 50 — 70 వేల టన్నుల దిగుమతి చేసుకుంటున్నామని చెప్పారు.

దేశం లోను, విదేశాలలోను మనుభాతన లక్షల టన్నుల వంట నూనెలు నిల్వ ఉన్నాయని ఆయన చెప్పారు.

హైదరాబాదులో నేతవస్త్రాల ప్రొసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు యోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 28: రు.90 లక్షల ఖర్చుతో వస్త్రాల ప్రొసెసింగ్ యూనిట్ వేల కొద్దులని రాష్ట్ర జవుళి పరిశ్రమాభివృద్ధి సంస్థ ఆలోచిస్తుంది. రాష్ట్రం లక్షిని చేనేత పరిశ్రమకు సహాయ పడేందుకు ఇది ఉద్దేశించ బడింది. కేంద్ర చేనేత కమీషనరు ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రభర్యన విక్రయ కేంద్రంలో తమ సంస్థ ఏర్పాటు చేసే స్టాలు ప్రారంభోత్సవానికి వచ్చిన విద్యాసాగర్ ఈ సంగతి తెలియ చేసారు.

పశ్చిమ జర్మనీలో ఏర్పాటు కానున్న అంతర్జాతీయ ప్రదర్శనకు కోట రూపాయల తన వస్త్రం సరసరా చేసే కాంట్రాక్టు మే తమసంస్థ సంపాదించిందని, ఆయనను విలేకరులతో అన్నారు.

శ్రీ రాజారాం ప్రకటన

(వెనుక పేజీ తరువాయి)

సొన్ని నిలుపుకోడానికి, వారి ఆ లను, ఆశలనూ లను నెరవేర్చడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో, దీక్షతో కృషి చేయగలదని ఆర్థిక మంత్రి స్పష్టం చేసారు.

ప్రస్తుతం తాను సమర్పించిన బడ్జెట్ పూర్వ ప్రభుత్వం తయారు చేయబడినదని, తాము రూపురేఖలు తీర్చిదిద్దామని శ్రీ రాజారాం పునరుద్ఘాటిస్తూ, వ్యవసాయ రంగంపైన, తాము పూర్వ ప్రభుత్వం తయారు చేసిన బడ్జెట్‌ను సమర్పించామని, 1977 మార్చిలో కేంద్రంలో కొత్తగా ఏర్పడిన జనత ప్రభుత్వంలో ఆర్థిక మంత్రి కూడా ఇదేయిబ్బందిని ఎదుర్కొన్నారని వివరించారు.

7వ ఆర్థిక నివారణ సంఘం వారు త్వరలో రాష్ట్రానికి రానున్నారని, వారికి రాష్ట్ర ప్రభుత్వం రాబడి—ఖర్చులు చూపి, వారి సిఫార్సుల ననుసరించి కేంద్రం నుండి ఎక్కువ నిధులు వచ్చాక, సమగ్రమైన బడ్జెటులో బలహీనవర్గాలు పేదల స్థితిగతులు మెరుగుపరచే పథకాలు రూపొందిస్తామని శ్రీ రాజారాం అన్నారు.

7వ ఆర్థిక నివారణ సంఘం ఇంకా రానందున, తాము 6 నెలలకు 'వోట్ ఆన్ అకౌంట్స్' సమర్పించడం సమంజసమని శ్రీ రాజారాం చెప్పారు. అందువల్ల ఎన్నికల్లో ప్రజలకు తమ పార్టీ యిచ్చిన వాగ్దానాలను తత్కాలిక బడ్జెట్‌లో పొందుపరచ జాలకపోయామని ఆయన పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యంలో మనుగడ విషయాల్లో అధికార పక్షం, ప్రతి పక్షాలు ఒక అంగీకారానికి రావాలని, అప్పుడే ప్రజాస్వామ్యం పటిష్టం కాగలదని ఆయన చెప్పారు.

నిరక్షరాస్యత నిర్మూలన, జనాభా పెరుగుదల నిరోధంలో అన్ని పార్టీలు కలసి పని చేయాలని, జనాభాను అరికట్టకపోతే, ప్రగతి అసాధ్యమని, ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినప్పటికీ, ఫలితాలు వుండవని ఆయన తెల్పారు.

మన ఆర్థిక వ్యవస్థను రూపొందించుకునే విధంగా, వివిధరంగాలకు కేటాయింపులో ప్రాధాన్యత యివ్వవలసి వుంటుందని ఆర్థికమంత్రి పేర్కొన్నారు.

తమ బడ్జెట్‌లో గ్రామీణాభివృద్ధికి 48 శాతం నిధులు కేటాయించబడినవని ఆయన అన్నారు.

పేదలకు బంజర్లు పంపిణీచేసిన విషయాన్ని ఎవరూ కాదనలేదని, అయితే సిబ్బంది లోపంవల్ల పని త్వరితంగా సాగలేదని ఏమైనా భూములు కేటాయించబడినవారికి మే ఆధారులోగా అని స్వాధీనం అయ్యేట్లు తమ ప్రభుత్వం పట్టుదలతో కృషి చేస్తుందని శ్రీ రాజారాం వివరించారు.

వివిధశాఖలకు సంబంధించి సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలు, పథకాల అమలు గురించిన వివరాలు తాము సభ్యులందరికీ లేఖల ద్వారా సమాధానాలు పంపగలమని ఆర్థికమంత్రి హామీ ఇచ్చారు.

రాష్ట్రంలో గత మూడేళ్లుగా కొస్తా ప్రాంతంలో వరదలు, తుఫానులు, ఇతర రామచంద్రుడ్ అధ్యక్షత వహిస్తారు.

ప్రాంతాల్లో అనావృష్టి మూలంగా వ్యవసాయోత్పత్తి పడిపోయినందుకు శ్రీ రాజారామ్ ఆందోళన వెలిబుచ్చారు.

వర్తమాన సంవత్సరంలో ప్రకృతి అనుకూలిస్తే తిరిగి వ్యవసాయోత్పత్తులలో పూర్వస్థాయిని చేరగలమని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

ప్రభుత్వం భూములు పంపిణీ చేసిన పేదలందరికీ సేద్యం చేసుకోడానికి బురాలు యివ్వలేక పోతున్నదని ఆర్థిక మంత్రి అంగీకరించారు. అయితే గత కొలది సంవత్సరాల్లో వ్యవసాయ వరవతి రు. 50 కోట్లనుండి రు. 150 కోట్లకు పెరిగిన విషయాన్ని సభ్యులు గుర్తుంచుకోవాలని ఆయన కోరారు.

జాతీయం చేయబడిన బాంకుల ద్వారా పేదలకు, బలహీన వర్గాలకు ఋణాధికంగా వరవతి కలిగించేందుకు, ఆ సంస్థల్లో రాష్ట్ర ప్రభుత్వాలకు కొంత అధికారం యివ్వడానికి ప్రధానమంత్రి అంగీకరించి లేదని శ్రీ రాజారామ్ తెల్పారు.

బడ్జెట్ చర్చల్లో శ్రీమతి గాంధీపై ప్రతిపక్షాలు చేసిన విమర్శలను శ్రీ రాజారామ్ ప్రస్తావించి, సభ్యులు పార్టీ వాయకులను కూడా వ్యక్తిగతంగా విమర్శించకుండా, విధానాలను, కార్యక్రమాలను విమర్శిస్తూ సత్సంప్రదాయాలను నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు.

ఇనుప గొలుసులతో మంచానికి కట్టివేయబడ్డ పాకిస్తాన్ పూర్వ ప్రధాని భుట్టో దైన్య పరిస్థితి

లండన్, మార్చి 28: సైనిక పాలనం పరిపాలనాధికారి జనరల్ జియా జాతీయ ప్రభుత్వం ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నట్లు తెలియ వచ్చింది. భుట్టోకు మరణ శిక్ష విధించ బడిన పిదప ఇంటా, బయట అరేబియ తుపాయిలో చిక్కుకున్న జియా కమీషనరులో నయినా మద్దతు, సహకారం పొందాలని వాంచిస్తున్నట్లు రావల్పిండి నుంచి అందిన వార్తలు సూచిస్తున్నాయి. భుట్టో వ్యతిరేక పార్టీల నాయకులన్న త్వరలో కలుసుకుని జాతీయ ప్రభుత్వం ఏర్పాటు గురించి చర్చించాలని జియా ఆలోచిస్తున్నట్లు "డెయిలీ టెలిగ్రాఫ్ విలేఖరి వార్త పంపారు. అయితే ఈ క్రొత్త ప్రభుత్వం సైన్యానికి లొంగి వుండగలదనే అభిప్రాయాన్ని ఆ విలేఖరి వ్యక్తం చేసారు.

పెక్కు అరబ్ ప్రతినిధి వర్గాలు భుట్టో ప్రాణాలు కాపాడవలసిందిగా కోరడానికి రావల్పిండి చేరుకున్నాయి. సుప్రీం కోర్టులో భుట్టో అప్పీలు విచారణ పరిధిలో ప్రారంభం కాగలదు. వెలలోజలపాటు సాగుతుంది. మే నెల మొదటి వారంలో తీర్పు రావచ్చు. జైలులో ఒక పీకటగదిలో భుట్టోను దోమలు పీక్కు తింటున్నాయని రావల్పిండి వార్తలు సూచిస్తున్నాయి. పగలు, రాత్రి చాలసేపు ఆయనను గొలుసులతో ఒక మంచానికి కట్టివేసి వుంచుతున్నారని ఆ విలేఖరి వివరించారు.

జియా నిరాకరణ

భుట్టో కేసు తమ ఎదుటకు వస్తే ఏ నిర్ణయం తీసుకునేది చెప్పడానికి జనరల్ జియా నిరాకరించారు. ఆ హోదాలో నిలిఖరులతో నూ స్లాడుతూ న్యాయబద్ధమైన వ్యవహారం ఇంకా ముగియలేదనీ, కనుక దానిని గురించి మాట్లాడడం సబబు కాదని చెప్పారు. రాజకీయ పక్షాలు తమ చర్యలకు బాధ్యులమన్న సంగతి గుర్తించేట్లు చేయడం తమ లక్ష్యమని, న్యాయం. అందరికీ అభ్యం కాగలదని ఇది తమకు కూడా వర్తిస్తుందని జనరల్ జియా నివరించారు.

సుప్రీంకోర్టు గుక్క భుట్టో మరణ శిక్షను ఖరారు చేస్తే ఆయన దేశాధ్యక్షునికి అప్పీలు చేసుకోవచ్చు.

జనరల్ జియా నిరాకరణ అలేదియా వచ్చేనెల మధ్యలో సందర్శిస్తారని ప్రకటించబడింది.

దేశంలో సాంతి భద్రతల పరిస్థితి సంతృప్తి కరంగానే వున్నదని శ్రీ జియా విలేఖరులకు తెలిపారు. జాతీయ సమైక్యత కాపాడబడగలదని, దీనిని వ్యతిరేకించే వారిపై కటన చర్య కైకొనగలమని జియా హెచ్చరించారు.

భుట్టో తదితరుల అప్పీలుకు సంబంధించిన "అన్ని నిలయాలు సుప్రీం కోర్టు శనివారం నాడు పరిశీలిస్తుంది. ప్రధాన న్యాయమూర్తి అన్వరుల్ హక్, నలుగురు న్యాయమూర్తుల గల ధర్మాసనం ఈ విచారణ జరుపుతుంది.

లోక్‌సభ శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, మార్చి 28: ప్రథమ లోక్‌సభ సభ్యుడైన శ్రీ శాంతి లాల్ గిర్‌ధర్‌లాల్ పరీక్ మృతికి సంతాపం తెలుపుతూ లోక్‌సభ సభ్యులు కొద్ది సేపు నిలబడి మౌనం పాటించారు

ఉపసభాపతిగా ప్రభాకరరెడ్డి ఎన్నికైనట్టు ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 28: జనతా పార్టీ అభ్యర్థి శ్రీ కె. ప్రభాకరరెడ్డి ఉపసభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు, సభాపతి శ్రీ దివి కొండయ్య చౌదరి నేడు ఉదయం సాసన సభలో ప్రకటించారు. శ్రీ ప్రభాకరరెడ్డి ఒక్కరే తరఫున 3 నామినేషన్ పత్రాలు దాఖలయ్యాయని, ఇంకెవ్వరూ నామినేషన్‌లు వేయనందున ఆయన ఎన్నికయినట్లు సభాపతి ప్రకటించారు.

ముఖ్యమంత్రి, సభా నాయకుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్రంలో ప్రథమంగా ఉపసభాపతి పదవి ప్రతిపక్షానికి యిచ్చి సత్సంప్రదాయాన్ని నెలకొల్పారని అన్నారు. శ్రీ ప్రభాకర రెడ్డి ప్రజాజీవితంలో చిరకాలంగా సంబంధం కలవారని, ఆ పదవిని దక్షతతో నిర్వహించగలరని ముఖ్యమంత్రి ఆశాభావం తెలిపుచూ అభినందించి తెలియజేశారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న, శ్రీయుతులు భట్టం శ్రీ రామమూర్తి, పి. హెచ్. రాజేశ్వరరావు, ఎం. వేంకటేశ్, నవుద్దీన్ ఒవైసీ, సైదా శ్రీరామమూర్తి, పి. హెచ్. స్వామలరావు, ఎం. శ్రీనివాసరావు, వి. బి. తిరుమలయ్య, పి. జంగారెడ్డి, నాయిని నరసింహారెడ్డి, పిల్లి అప్పారావు, కె. బి.

కారు ప్రమాదంలో జ్యోతిబాసుకు స్వల్పగాయాలు

కలకత్తా, మార్చి 28: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు ఒక కారు ప్రమాదంలో స్వల్పంగా గాయ పడ్డారు. ఆయన ప్రయాణం చేస్తున్న కారు బ్రేకులు సరిగా పనిచేయక పోవడంలో అదివెళ్ళి ఒక లారీకి గుద్దుకోవడంలో ఈ ప్రమాదం సంభవించింది.

కర్ణాటక ప్రభుత్వ ఉద్యోగులకు హార్డ్‌షిప్ అలవెన్సు

బెంగుళూరు, మార్చి 28: కర్ణాటక ప్రభుత్వోద్యోగులకు హార్డ్‌షిప్ అలవెన్సు, ఇవ్వడానికి ప్రభుత్వం నిశ్చయించిందని, కర్ణాటక ఆర్థిక మంత్రి శ్రీ ఎన్. ఎం. యూద్య సోమవారం సాసన సభలో ప్రకటించారు. 1978—79 బడ్జెట్‌సు సభలో ప్రతి పాదిస్తూ ఈ ప్రకటన చేసారు.

ఈ బడ్జెట్‌లో కొత్త పన్నులేవీ విధించబడ లేదు. రు. 120. 94 కోట్లలోటు అందులో చూపించారు.

ప్రభుత్వోద్యోగుల కష్టాన్ని కొంత వరకైనా తీర్చేందుకు ఇచ్చే అలవెన్సు, రు. 14కు తగ్గకుండా రు. 40 మించ కుండా చెల్లిస్తారు. రు.500 లోపు జీతాల వారికి రు. 14కు తగ్గకుండా జీతంలో 4 శాతం ఈ అలవెన్సు క్రింద చెల్లిస్తారు. అంతకన్నా జీతాల వారికి రు.20కి తగ్గకుండా రు. 40కి మించ కుండా జీతంలో 2 శాతం ఇస్తారు. ఫిబ్రవరి 1నుంచి ఈ అలవెన్సు వర్తిస్తుంది. నెల జీతం రు. 2400 పైబడ్డ వారికి ఇది వర్తించదు.

పూనా యూనివర్శిటీకి స్వంత రేడియో ప్రసార కేంద్రం

పూనె, మార్చి 28: సెక్యులర్, నాన్ సెక్యులర్ విద్యాలయ ప్రయోజనాల నిమిత్తం పూనె విశ్వ విద్యాలయం త్వరలోనే తన స్వంతరేడియో స్టేషన్‌ను ప్రారంభించ నున్నది. తమిళనాడులో కేంద్ర ప్రభుత్వం అనుమతికై ఎదురు చూస్తున్నది.

కాన్ప్ర విభాగం డిప్ శ్రీ ఎం. ఆర్. భిడే ఈ విషయాన్ని పత్రికల వారికి తెలియ చేశారు. విశ్వ విద్యాలయం వారు ఇలాంటి రేడియో కేంద్రం ఒకదానిని ప్రారంభించాలని వర్శిటీ సంఘం సిఫార్సు చేసినట్లు ఆయన చెప్పారు

సభలు-సమావేశాలు

హైదరాబాదు, లోని న్యూ గవర్నమెంటు కాలేజి వార్షికోత్సవం నేడు సాయంకాలం 6 గంటలకు కళాశాల ఆవరణలో జరుగుతుందని ప్రిన్సిపాల్ శ్రీ కె. కె. రామారావు తెలియజేసారు. రాష్ట్ర విద్యామంత్రి శ్రీ బి. వెంకట్రామారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ వి. రామచంద్రుడ్ అధ్యక్షత వహిస్తారు.

ప్రాంతీయ తత్వం లేవదీయవద్దు: జనార్దనరెడ్డి హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 28: మంత్రి వర్గంలో తెలంగాణవారికి అధిక్యతఉన్నదని ప్రాంతీయతత్వాన్ని కొందరు లేవదీస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక లెక్కలు చూస్తే తెలంగాణకే ఇంకా లాభం జరగవలసి ఉంటుందని, అందువల్ల ప్రాంతీయ తత్వాన్ని పురచిపోవడం మంచిదని ఆంధ్రరాయకులు గ్రహించాలని జనత పార్టీ సభ్యుడు శ్రీ పి. జనార్దనరెడ్డి (జనత) శాసనసభలో అదనపు పద్దుల భర్తు బిల్లుపై చర్చలో పాల్గొంటూ హెచ్చరించారు. విపాదరాష్ట్రం వచ్చాక తెలంగాణవారు ముఖ్యమంత్రిఅయితే 11 మాసాల మించి ఉండనివ్వలేదనీ, వెంగళరావు గారిని తాము తెలంగాణా దత్తపుత్రులుగా భావించామనీ తెలంగాణావారిగా ఎంచలేదన్నారు.

తెలంగాణా పట్నాలకు మంచి నీటి వసతి సరిగా జరుగ లేదన్నారు. అత్యవసర పరిస్థితిలో అధికార పక్షం చేసిన అత్యాచారాలు ప్రస్తావించి నీతి, నిజాయితీ ఎక్కడ ఉన్నదని అడగ్గా అధికార పక్ష సభ్యులు కొందరు ఆక్షేపించగా, "దొంగల వలే బజాలు ఎందుకు తడుగుతు కూంటారు. అని జనతా సభ్యుడు రెట్టించి అడగారు. దొరతనం ఎంత వరకు ఉంటే అంతవరకూ ప్రజా స్వామ్యలో విశ్వాసం లేని వారే అధికారంలోకి వస్తారనీ, ముప్పయి ఏళ్లలో ఏమీ చెయ్యలేనివారు మూడేళ్లలో చేస్తామంటే ఎవరు నమ్ముతారని ప్రశ్నించారు. పేద ప్రజలనుండి వసూలు చేసిన సొమ్ము సద్వినియోగం చేయాలని కోరారు.

శ్రీ పూల సుబ్బయ్య (కాం) భూసంస్కరణలు అమలు చెయ్యడానికి చట్టాన్ని, తేవాలని, దున్నేవాడిదే భూమి గావాలని, భూమి పన్ను రద్దు చెయాలనీ అన్నారు. ఆదాయాన్ని బట్టి పన్నిన్నాని బట్టి పన్ను ఉండాలని చెప్పారు.

శ్రీ పోతిన చిన్న (ఇం. కాం.) విజయవాడ పూర్వ ప్రభుత్వం ఇచ్చినవన్నట్టాల్లో గజానికి రూ. 1కి మించి పుచ్చుకోరాదని పేదలకు కష్టం కలిగించ వద్దనీ సూచించారు. అధికారులు, అనధికారులను గంటల తరబడి క్యూల్లో పెట్టకుండా ప్రజాసమస్య పరిష్కారంలో ప్రజా ప్రతినిధులకు తగు గౌరవం ఇచ్చే టటులప్రభుత్వం ఆదేశం ఇవ్వాలన్నారు.

శ్రీ అల్వా దాసు (ఇం. కాం.) ప్రభుత్వ విధానాలు సరిగా అమలు చెయులేని వారు వోడిపోయి ప్రతి పక్షంలో కూర్చున్నారని, నిజ మైన కమ్యూనిస్టు ఈ దేశంలో ఎవరైనా ఉన్నారా అని అడగ్గా శ్రీ పూల సుబ్బయ్య లభ్యంతరం చెప్పారు. శ్రీ రాజేశ్వరరావు నిలిచి కమ్యూనిస్టు ఉన్నచోటు చెప్పకుని అడగారు. సభాపతి సర్దుబాటు చేసారు.

కాంగ్రెసు హయాంలోనే అభివృద్ధి జరిగిందనీ, శ్రీ ఆల్వారుదాసు అనగా— "సంక్య కాంగ్రెసు, అని సభాపతి అందించారు. సాంఘిక సంక్షేమ కార్యాలు ఎక్కడ ప్రభుత్వం శ్రద్ధ వహించాలని శ్రీ ఆల్వారు దాసు చెప్పారు.

కృష్ణాజలాలట్రిబ్యునల్ అవార్డు తీరుపై కె.ఎల్. రావు విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 28: న్యాయమూర్తి శ్రీ భగవతి అధ్యక్షతన ఏర్పాటయిన కృష్ణా నదీజల ట్రిబ్యునల్ 1980 టి. ఎం. సి. జలాలు 2060 టి. ఎం. సి. నీరు లభించగలదని తమ అంచనాలు మార్చు చేసినందుకు నూజీ కేంద్రమంత్రి శ్రీ కె. ఎల్. రావు విమర్శించారు. 1973 డిసెంబరులో ట్రిబ్యునల్ అవార్డు వచ్చినపుడు శ్రీ రావు సిరిగేషన్ మంత్రిగా వున్నారు.

"క్యూసెక్— కాండడేట్— ఇంజనీరు స్మృతులు" అనే పేరుతో ఈ నీటి పంపిణీ తగాదా ఏదో ఒక విధంగా పరిష్కరించుకోవడానికి సంతృప్తి వెలిబుచ్చారు. కాని 2060 టి. ఎం. సి. నీరు లభించగలదని మదింపు చేయడం చేసుకటి మదింపు మార్చడం ఆయనకు చికాకు కలిగించింది. అయితే ఆ సమయంలో ప్రత్యేకాంధ్ర ఉద్యమం పెద్దఎత్తున సాగుతూ వుండడంవలన తాము ఈ సంగతి గురించి నోక్కి చెప్పలేకపోయామని పేర్కొన్నారు. నదీ ప్రవాహం వంట వివిధ ప్రదేశాలలో నీటిని కొంతవేయడం అప్పుడే ప్రారంభమయిందని, ఆనమయంలో ట్రిబ్యునల్ మదింపుచేయడం జరిగిందని శ్రీ రావు తెలిపారు. చిన్న ప్రాజక్టులకు కావలసిన నీటిని గురించి హించడం మాత్రం జరిగిందని, కొంతవేయలేదని, సరయిన మదింపు 20 లేదా 30 ఏండ్లు గడచాకనే సాధ్యమవుతుందని సూచించారు. ఏ సదరికి నీటి ప్రవాహం తిరుగు గణనలోకి తీసుకోవాల్సి వుంటుందన్నారు. పోగాదం ఆధారంగా మూడు రాష్ట్రాలకు ట్రిబ్యునల్ కేటాయింపులు చేసినట్లు స్పష్టం చేశారు. సమస్యను పరిష్కరించడంలో ట్రిబ్యునల్ విఫలమయిందని తమ అభిప్రాయంగా వెల్లడించారు. ఎగువనవున్న రాష్ట్రాలకు నిర్ణీత కోణ ప్రకారం నీటిని వదలితే దిగువ నగల రాష్ట్రానికి మిగిలిన నీరు లభించగలదనడం సరయిన పద్ధతి కాదని అభిప్రాయ పడ్డారు. నీటిని క్రమ పద్ధతిలో వాడకం చేయడానికి ఆదేశిక సూత్రాలను కూడా ట్రిబ్యునల్ రూపొందించలేదని శ్రీ రావు వివరించారు. అలాంటి ఏర్పాటు ఇంతకుముందు ప్రపంచంలో ఎక్కడా ఎవరి విషయంలోనూ జరుగలేదని పేర్కొన్నారు. ఇది పూర్వజన్మ దారి తీస్తుందని హెచ్చరించారు. ఏమయినా ముందు నీట పంపిణీకి సంబంధించిన రాష్ట్రాలు సర్దుబాటు సామరస్యం ప్రదర్శించగలవన్న ఆశను వ్యక్తం చేశారు.

సోమశిల రైతులకు నష్ట పరిహారం: ఎం. ఎల్. ఎ. సూచన

హైదరాబాదు, మార్చి 28: సోమశిల ప్రాజెక్టు నిర్మాణంవల్ల మునిగిపోయే భూములకు నష్ట పరిహారం చెల్లించే విధానాన్ని మార్చాలని రాజంపేట నియోజకస్థానం సాసన సభ్యురాలు శ్రీమతి కె. ప్రభావతమ్మ ముఖ్యమంత్రికి వ్రాసిన ఒక ల

పాపంపల్లెలో అగ్నిప్రమాదం

కర్నూలు, మార్చి 28: కోయిలకుంట్ల తాలూకా పాపంపల్లె గ్రామంలో 21 వ తేదీన అగ్ని ప్రమాదం సంభవించి 36 ఇండ్లు, 8 గడ్డి వాములు తగులబడిపోయాయి. ఒక పసిబిడ్డ మరణించింది. ఆస్తి నష్టం విలువ రు. 50 వేలు.

ఈ విషయం తానే సభ్యులు శ్రీ కె. అంకిరెడ్డి తెలియజేశారు. బాధితులకు ఎన్నో గ్రేడియాగా రు. 1000 వంతున చెల్లించాలని, పశువులను కోల్పోయిన రైతులకు ప్రత్యేక సహాయం అందజెయాలనికోరారు.

(స. వి.)

సోవియట్ విదేశాంగ మంత్రితో గుజ్రాల్ చర్చలు

మాస్కో, మార్చి 28: భారత రాయబారి శ్రీ ఐ. కె. గుజ్రాల్, సోవియటి విదేశాంగ శాఖ సహాయమంత్రి శ్రీ విక్టర్ మార్టీసేవతో రెండు గంటలసేపు సంభాషణలు జరిపారు.

ఉభయ దేశాల సమగ్రతకు సంబంధించిన వ్యవహారాలపై వీరు చర్చలు జరిపారు. సోవియట్ వైమానిక దళం చీఫ్ మార్షల్ శ్రీ స్కుటకోవ్ భారత సందర్శనకై సోమవారం నాడు యిక్కడ నుండి బయలు దేరుతున్నారు.

చిన్న పరిశ్రమలరంగంలో ఉత్పత్తి 13 శాతం హెచ్చు

న్యూఢిల్లీ, మార్చి 28 : చిన్నపరిశ్రమల రంగంలో 1977 లో ఉత్పత్తి అత్రితం సంవత్సరం కన్నా 13 శాతం పెరిగింది. 1976 లో రు. 6700 కోట్లుగా ఉన్న ఈ ఉత్పత్తులు 1977 లో 7570 కోట్లకు పెరిగాయి.

1970 లకి ఈ రంగం పరిశ్రమల ఉత్పత్తి సూచి 100 అనుకోగా 1945 కు ఇది 183.98కి, 1977 లో 228.82కు పెరిగిందని చిన్నపరిశ్రమల అభివృద్ధి సంస్థ జరిపిన సర్వేలో తేలింది. 1976 లో రిజిస్టరయిన చిన్నతరహా పరిశ్రమల సంఖ్య 2.47 లక్షలు కాగా 77 లో ఇది 2.69 లక్షలకు పెరిగింది.

దేశం మొత్తం ఎగుమతులలో చిన్నతరహా పరిశ్రమల ఉత్పత్తుల ఎగుమతి శాతం కూడా పెరిగింది. 1975—76 లో 15.97 శాతంగా ఉన్న ఈ ఎగుమతుల శాతం 1976—77 లో 17.07 కు హెచ్చింది. 1976—77 లో ఈ ఎగుమతుల విలువ రు. 878.23 కోట్లు కాగా, అత్రితం సంవత్సరంలో వీటి విలువ రు. 637.45 కోట్లు మాత్రమే. అంటే పెరుగుదల 40 శాతం అన్నమాట.

కొత్త పారిశ్రామిక విధానంలో ఉద్దేశించిన విధంగా పరిశ్రమల శాఖ క్రింద పని చేసే యంత్రాగాన్ని మరింతగా చిన్నతరహా కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడానికి సిద్ధం చెయడమైందని ఈ సాఖ నివేదిక తెలియజెస్తుంది.

పెద్దభారీ పరిశ్రమల చుట్టూ అనుబంధ పరిశ్రమలకు పెంపొందించడానికి ప్రత్యేక శ్రద్ధ వహించబడుతుంది. అనుబంధ పరిశ్రమల నెలకొల్పేందుకు పథకాలు సిద్ధం చేయమని కోరిన 200 భారీ పరిశ్రమలలో 71 పరిశ్రమలు తమ పథకాలను సమర్పించాయి. రాష్ట్రాలలో లఘు పరిశ్రమల అనుబంధ పరిశ్రమల ప్రోత్సాహ సంఘాలను ఏర్పాటు చేశారు.

1977—78 లకి ఈ సాఖ క్రింద ఉన్న ప్రభుత్వ రంగ పరిశ్రమ ఉత్పత్తి లక్ష్యం రు. 1000 కోట్లకు కొంచెం పైగా నిర్ణయించినా ఇది రు. 900 కోట్లు దాటా ఉంటుందని ఇప్పుడు తెలుస్తోంది. వర్తమాన సంవత్సరంలో వీటన్నింటి లభాలు మొత్తం రు. 70 కోట్లుగా ఉండగలదని అంచనా.

'అధికార వ్యామోహం లేనివారికే ఇం. కాం. లో ప్రవేశం'

పూనా, మార్చి 28: ఇందిరా కాంగ్రెసులో చేరదలచుకున్నవారు పునరాలోచన చేయాలని, శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వంలో అచంచలమైన విశ్వాసంకల్గి ఉండదలచి వ్యామోహంలేనివారు కాంగ్రెసు(ఐ)లో చేరవచ్చునని మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ ఎస్. తిర్పుడె పేర్కొన్నారు.

మహారాష్ట్ర ప్రదేశ్ ఇందిరా కాంగ్రెసు అధ్యక్షుడైన శ్రీ తిర్పుడే 'ఒక పార్టీ నాయకునిగా మా పార్టీలో చేరదలచుకున్నవారికి స్వాగతం పలుకుతున్నాము' అన్నారు. ఉభయ కాంగ్రెసు పార్టీల విలీనానికి పార్లమెంటు సభ్యుడు శ్రీ వి. పి. నాయక్ చేస్తున్న కృషిపై వాఖ్యానించవలసిందిగా పత్రికా విలేకరులు కోరినపుడు శ్రీ తిర్పుడే శ్రీ నాయక్ గౌరవనీయులైన గొప్పనాయకులు అన్నారు.

కాంగ్రెస్ ఏ ఒక్క వ్యక్తి అధికారం క్రింద అణగివణగి ఉండదని, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడైన శ్రీ వై. బి. చవాన్ ఎక్కువకాలం జాతీయ నాయకుని హోదాలో కొనసాగలేరని ఆయన నిష్ఠురించారు.

జియా ప్రతివాదన: ప్రతిపక్షాల తిరస్కృతి

రావల్పిండి, మార్చి 28 : పాకిస్తాన్‌లో ఎన్నికలు జరిగే లోపు ఎలాంటి ప్రతిపక్ష జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి సైనిక పాలకుడు జనరల్ జియావుల్ హక్ చేసిన ప్రతిపాదనను రెండు ప్రధాన పక్షాలు తిరస్కరించాయి. ఇవి మాజీ ప్రధాని జుల్ఫికార్ అలీ భుట్టో నాయకత్వంలోని పీపుల్స్ పార్టీ, ఖాన్ అబ్దుల్ వలీఖాన్ నాయకత్వంలో నేషనల్ డెమొక్రటిక్ పార్టీ.



బేగంపేటలో జరిగిన పెడ్యూలు కులాల, వెనుక, వెనుకబడిన తరగతుల, అల్ప సంఖ్యాక వర్గాల మహా సభలో ఉపన్యసిస్తున్న ముఖ్యమంత్రి దా. చెన్నారెడ్డి.

తెలంగాణాపట్ల చిన్నచూపు: జనతా సభ్యుని విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 28: సాంకేతిక విద్యా సవుకర్యాల విషయంలో ప్రభుత్వం తెలంగాణ ప్రాంతంపట్ల చిన్నచూపు చూస్తున్నదని, జనతాపార్టీ సభ్యుడు శ్రీ ఎల్. ఎస్. రాజు నేటి సాయంత్రం శాసన మండలిలో 1978—79 సంవత్సర తాత్కాలిక బడ్జెట్ చర్చలపై జరిగిన చర్చలో పాల్గొంటూ నిశితంగా విమర్శించారు.

పాలికలకోసం తెలంగాణా జిల్లాల్లో ప్రత్యేక పాలిటెక్నిక్‌లు లేవని, నాలుగు జిల్లాల్లో మహిళలకు ప్రత్యేకంగా డిగ్రీ కళాశాలలు లేవని ఆయన అన్నారు. పరిశ్రమాభివృద్ధి సంస్థల్లో అన్ని రేడులలోను తెలంగాణా ప్రాంతం శిక్షణ గరపడం లేదని శ్రీ రాజు అన్నారు.

నిరుద్యోగ సమస్య నివారణకు కొత్త ప్రభుత్వం ఏ కార్యక్రమం రూపొందుతుందని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో, తాలూకా ప్రధాన ఆస్పత్రులు కేవలం డిస్పెన్సరీలుగా పని చేస్తున్నాయని, పడకల సవుకర్యంలేదని ఆయన చెప్పారు.

పోచంపాడు కుడికాల్వ 140 కిలోమీటర్లు త్రవ్వారని, ఇందువల్ల 5.7 లక్షల ఎకరాల ఆయకట్టు ఏర్పడవలసివుండగా, 3.5 లక్షల ఎకరాలు మాత్రమే సాగులోకి రావడానికి కారణమేమిటని శ్రీ రాజు ప్రశ్నించారు. పోచంపాడు ఎడమ కాల్వ పని ప్రారంభమే కాలేదని ఆయన అన్నారు. వరంగల్‌కు మంచినీటి సరఫరాకు ఎటువంటి చర్యలు తీసుకొనందున నానా అవస్థలు పడుతున్నారని శ్రీ రాజు అందోళన వెలిబుచ్చారు.

అంతకుముందు శ్రీ ఎ. చంగల్ రెడ్డి (కాం) మా ప్లిడుతూ, పంచాయితి సమితుల సంఖ్య పెంచితేనే అధికార వికేంద్రీకరణ ప్రయోజనం ప్రజలకు కలుగుతుందని అన్నారు. తాలూకా, పంచాయితి సమితిని ఒకే పరిధికి తేవడం సమంజసంకాదనిఆయన చెప్పారు. కనీసం ఒక సాధనసభ నియోజకవర్గాన్ని ఒక సమితిగా ఏర్పాటు చేయతగునని ఆయన సూచించారు.

వ్యాయామం, క్రీడలకు రాష్ట్రంలో ప్రాధాన్యత యివ్వనందున శ్రీ చెంగల్ రెడ్డి అందోళన వెలిబుచ్చారు. రాష్ట్ర క్రీడామండలి కొందరి వ్యక్తులకోసం ఉపయోగపడుతోందని, ఆ మండలి వ్యవహారాలను దర్యాప్తు చేయించాలని ఆయన కోరారు.

శ్రీ పి. భుజంగరావు(ఉపాధ్యాయ ప్రతినిధి) ప్రసంగిస్తూ పేదలకు సేవ చేస్తానని అధికారంలోకి వచ్చినవారు, పేదలను విస్మరించడం జరుగుతోందని విమర్శించారు. పేదలకు నివేశన స్థలాలు యిచ్చినప్పటికీ, గృహ నిర్మాణ సౌకర్యం కలిగించడంలేదని, పేదలకు భూముల పంపిణీలో అక్రమాలుజరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఆస్పత్రుల్లో పరిస్థితి అధ్వాన్నంగా వుందని, పంచాలు యివ్వనిది రోగులకు చికిత్స జరగడం లేదని శ్రీ భుజంగరావు పేర్కొన్నారు.

రాయలసీమకు కృష్ణ జలాలు సరఫరా చేయకుండా, ముందు మద్రాసుకు మంచి నీరు సరఫరా చేసే పథకం చేపడితే, రాయలసీమలో తీవ్ర అందోళన జరగగలదని శ్రీ భుజంగరావు హెచ్చరించారు.

శ్రీమతి రాజమణిదేవి (ఇం. కా.)మాట్లాడుతూ, స్వయం ఉపాధి పథకంకింద పరిశ్రమలు పెట్టుకునే పేదలను పూచీకత్తులు లేవలసిందిగా ఒత్తిడి చేస్తున్నందుకు అందోళన తెలిపారు. సంపన్నులనుండ ఎట్టాహోటలు అడగడంలేదని ఆ ఆన్నారు. హైదరాబాద్ నగ పాలక వంధులంకి అవినీతి హెచ్చు పెరిగిందని ఆమె ఆరోపించారు. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంచాలని శ్రీమతి రాజమణిదేవి కోరారు.

క్విటో, మార్చి 28 : ఈ జిప్ట్—చైనాల ఒక వాణిజ్య ఒప్పందంపై వంతకం చేశాయి. ఈ ఒప్పందంక్రింద 1210 లక్షల డాలర్ల వ్యాపారం జరుగగలదు.

అసలు సిసలైన విబంధ విధానం: కుందు వివరణ

కొచ్చిన్, మార్చి 28: భారతదేశం అసలు సిసలైన విబంధ విధానాన్ని ఇప్పుడు అనుసరిస్తోందని విదేశ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ సమరేంద్ర కుందు ఆదివారంనాడుఇక్కడ అన్నారు.

ఇటీవల భారత్ సందర్శించిన అమెరికా బ్రిటన్. వియత్నాం దేశాధిపతులు దీనిని బహిరంగపరచాలని తెలియచేశారు. యుద్ధంలో దెబ్బతినిపోయిన వియత్నాం ఆర్థిక పునర్నిర్మాణానికి భారత సంసిద్ధత తెలియచేసింది. దక్షిణ ఆఫ్రికా ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్షలను బలపరుస్తోంది అన్నారాయన.

అన్ని తగాదాలను సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చైనాతో భారత్ సంబంధాలగురించి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన తెలియచేశారు.

చైనా సందర్శించవలసిందిగా అందిన ఆహ్వానాన్ని విదేశీ వ్యవహారాలమంత్రి శ్రీ వాజపేయి అమోదించగలని, అయితే అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తి చేసుకుని వెళ్లాల్సి ఉంటుందని ఆయన అన్నారు.

విజయవంతమైన
11 వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు: 2.30, 6.15 & 9.30

సీతామాలక్ష్మి
వెంకటేశ్ అంజంతా
(A.C.—హైదరాబాదు) (పికింద్రాబాద్)
సరోజ్ (వరంగల్) సుందర్ (బొంబాయి)
అడ్వాన్స్ బుకింగ్: అభ్యుదయ టాకీస్‌లో రోజు ఉ. 11 గం. నుండి మ. 1 వరకు & సా. 4 నుండి 6 గం. వరకు స్వయం తరగతులకు కలదు.

ప్రపంచంలో 15 నెలల్లో 24 గురు జర్నలిస్టుల హత్య

వాషింగ్టన్, మార్చి 28: ప్రపంచంతటా గత 15 నెలలలో 24 మంది జర్నలిస్టులు హత్యగావింపబడ్డారు. ఇంకో 57 మంది గాయపడటమో, హింసింపబడటమో, అపహరింపబడటమో జరిగింది. 'మోర్' అనే అమెరికన్ మాసపత్రిక ఈ సంగతి తెలియచేసింది.

13 వార్తా పత్రికలపై బాంబులతో దాడులు జరిగాయి. అరెంటైనాలో ఇతర దేశాలలోకన్నా ఎక్కువమంది జర్నలిస్టులు హత్యగావింపబడ్డారు. వీరి సంఖ్య 12.

సుందర్‌లాల్ సహగల్ సమర్పణలో
శ్రీకాంత్ జక్కన్న
ఏజెంట్ గోపి
నిర్మాత: ప్రియతమ అరవింద్
దర్శకత్వం: శ్రీకాంత్ నవతా

తారకరామా ఫిలింయూనిట్
సమర్పించు వర్ణచిత్రం
నిజమైన కోడుకుల నడుమ తీండ్రించిన ధర్మగాథ! అమరగాథ!
3 వ.వారం
అక్కినేని నటించిన సీమ అనాథ
కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: యన్.టి.రామారావు

సురేష్ ప్రొడక్షన్స్
బిబిపిక్చర్స్ పుడు
ఉత్కృష్టమైన కలర్



నిర్మాత: డి. రామానాయుడు
దర్శకత్వం: బోయిన సుబ్బారావు
అందరూ చూసి ఆనందిస్తున్న
12 వ.వారం
ఆంధ్ర-సీడెడ్: నవయుగ జైత్ర విజయ సురేష్ పిక్చర్స్